



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
19వ వసంతంలోకి ...

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

మంగళవారం 16 డిసెంబర్ 2025 పేజీలు 8


# కొండెక్కిన గుడ్డు..!



- రోజు రోజుకు పెరుగుతున్న కోడి గుడ్డు ధర
- రిటైల్ మార్కెట్‌లో రూ. 8 పలుకుతున్న ధర
- బెంబేలెత్తిపోతున్న ప్రజలు
- తగ్గిన ఉత్పత్తి, పెరిగిన దాన ధరలే గుడ్డు ధర పెరుగుదలకు కారణం
- ఇక్క ఉత్పత్తి అయిన గుడ్లు ఇతర రాష్ట్రాలకు ఎగుమతి కావడం మరో కారణం

**రంగారెడ్డి, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 15) :** కోడిగుడ్డు ధర కొండెక్కి కూర్చుంది. గత పదేళ్లలో ఎన్నడూ లేని విధంగా శనివారం హోల్‌సేల్ మర్కెట్‌లో రూ. 6.66కి చేరింది. వినియోగం పెరడం, ఇతర రాష్ట్రాలకు ఎగుమతులు ఊపందుకోవడంతో ఎక్కువ ధర పలికింది. విడిగా రూ. 8 చొప్పున అమ్ముతున్నారు. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి పెరగడం ప్రారంభమై క్రమేపీ ఈ ధరకు చేరింది. ఇతర రాష్ట్రలకు ఎగుమతులకు సరిపడా సరకు లేకపోవడంతో చలికాలం ముగిసే వరకూ ఇదే ధర కొనసాగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇంకా పెరిగే అవకాశాలు కూడా ఉన్నాయని కోళ్ల రైతులు చెబుతున్నారు. పెరిగిన ధరలు వీరికి ఊరట కలిగిస్తున్నాయి. గుడ్డు ధర రోజుకూ

మిగతా 2లో

### నెల రోజుల నుంచి గుడ్డు ధర పెరుగుతుంది



**సిరాజ్, హోల్‌సేల్ గుడ్ల వ్యాపారి, చేవెళ్ల**

గత నెల రోజులుగా గుడ్ల ధర పెరుగుతూనే ఉంది. ప్రస్తుతం హోల్‌సేల్‌గా రూ. 6.66 ఉన్నప్పటికీ.. రవాణ చార్జీలు, ఇతర ఖర్చులు పోను 7 రూపాయలు అమ్ముతున్నాము. తెలంగాణలో ఉత్పత్తి అయ్యే గుడ్లు రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకు ఎగుమతి అవుతున్నాయి. అక్కడ ఒక గుడ్డుపై 65 పైసలు ఎక్కువగా రావడంతో వ్యాపారులు ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేస్తున్నారు. దీంతో మనరాష్ట్రానికి, జిల్లాకు గుడ్ల కొరత ఏర్పడంతో.. గుడ్ల ధరలు పెరుగుతున్నాయి.

### ప్రభుత్వమే సరఫరా చేయాలి



**రేష్మ, వంట నిర్వాహకురాలు, ఊరెళ్ల**

ప్రభుత్వం మధ్యాహ్న భోజనం వంట ధరలను ఇటీవలే పెంచింది. పెంచిన ధరలతో కొంత ఊరట లభించింది. కానీ పెరుగుతున్న గుడ్ల ధరలతో కొంత నష్టపోవాల్సి వస్తుంది. గుడ్లను ప్రభుత్వం సరఫరా చేస్తే బాగుంటుంది.




## ముగిసిన ప్రచారం..
## రేపే పోలింగ్

### నిశ్శబ్దమైన పల్లెలు

**మంచాల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 15) :** మూడో విడత సర్పంచ్ ఎన్నికల ప్రచారం సోమవారం ముగిసింది. నోటిఫికేషన్ వెలువడిన అప్పటినుండి గ్రామాల్లో ప్రచారం హోరు కొనసాగింది. రేపు పోలింగ్ నేపథ్యంలో ఎన్నికల నియమావళి ప్రకారం 48 గంటల ముందు ప్రచారానికి తెరపడింది. కొన్ని రోజులుగా గ్రామాలలో సర్పంచ్ అభ్యర్థులు వారి బంధువులు వారికి కేటాయించిన గుర్తులను పట్టుకొని ఇంటింటా తిరుగుతూ ప్రచారం చేశారు. దీంతో పల్లెలెంతా ప్రశాంతమయ్యాయి. గెలుపు ఓటముల కోసం ఎవరి వ్యూహాలు వారు రచించుకున్నారు. గ్రామ వార్డు సభ్యులతో పాటు సర్పంచ్ అభ్యర్థి మద్యం మాంసం గ్రామాల్లో పంచుతూ విచ్చలవిడిగా ఖర్చు చేస్తున్నట్లు సమాచారం. గ్రామాల్లో సర్పంచ్ పదవి కోసం ఒక గ్రామానికి ఇద్దరి నుండి నలుగురు చొప్పున పోటీలో ఉన్నారు. మంగళవారం అభ్యర్థులందరికీ కీలకంగా మారనుంది. మరోవైపు అధికారులు పకడ్బందీగా ఎన్నికలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

## పచ్చదనం- ఆహ్లాద వాతావరణమే లక్ష్యంగా పనులపై సమీక్ష



2 లో

## ప్రభుత్వ భూముల పరిరక్షణే లక్ష్యం

- అక్రమ మట్టితవ్వకాలకు కఠిన చర్యలు
- ప్రజల ఫిర్యాదుతో రంగంలోకి రెవెన్యూ అధికారులు
- వెంచర్ పనులు తక్షణమే నిలిపివేత

2 లో




## ఈ నెల 17వ తేదీన మూడవ విడత పోలింగ్

- సమన్వయముతో నిర్వహించండి
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 15):** మొదటి, రెండవ విడత ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించినట్లే మూడవ విడత ఎన్నికల్లో వివిధ శాఖల అధికారులు సమన్వయముగా పని చేసి పూర్తి చేయాలనీ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. ఈ నెల 17 వ తేదీన మూడవ విడత ఎన్నికలు జరిగే పరిగి,

మిగతా 2లో

# కొండెక్కిన గుడ్డు..!

**మొదటిపేజీ తరువాయి...**

ఆశాశన్నంటుతుండంతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. ప్రస్తుతం దాణా ధర పెరగడం, డిమాడ్‌కు తగ్గట్లు గుడ్ల ఉత్పత్తి లేకపోపడంతో కోడి గుడ్ల ధర పెంచక తప్పడం లేదని పౌల్ట్రీ ఫామ్ నిర్వహకులు చెబుతున్నారు. ఇక కోడి గుడ్ల ధర పెరగడానికి రవాణ భారంపెరగడం కూడా మరో కారణమంటున్నారు. వ్యాప్తంగా ఒక్క తెలంగాలో కోడిగుడ్ల ఉత్పత్తి ఎక్కువ. తెలంగాణలో ఉత్పత్తి అవుతున్న గుడ్లలో 50 శాతం ఢిల్లీ, ముంబై, నగరాలతో పాటు ఉత్తరప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలకు ఎగుమతి అవుతున్నాయి.

ఇక్కడ అమ్మే ధర కంటే.. బయటి రాష్ట్రాల్లో కోడిగుడ్డుపై 65 పైసలు అందనంగా వస్తుండటంతో ఇక్కడ నుంచి కోడిగుడ్లను ఎగుమతి చేస్తున్నారు. మన రాష్ట్రంలో గుడ్ల ఉత్పత్తి తక్కువగా ఉండటంతో గుడ్ల కొరత ఏర్పడి ధరలు పెరగుదలకు కారణమవుతున్నట్లు చెబుతున్నారు.

గత 4 రోజుల నుంచి హోల్‌సేల్ ధరలు ఇలా (రూపాయల్లో)

| తేది | గుడ్డు ధర |
|---|---|
| 15 | 6.60 |
| 14 | 6.61 |
| 13 | 6.56 |
| 12 | 6.51 |

చలి కాలంలో చలి తీవ్రతకు కోళ్లు ఎక్కువగా చనిపోతున్నట్లు ఫాం నిర్వహకులు చెబుతున్నారు. సీజనల్ వ్యాధులు కూడ సోకడంతో గుడ్ల ఉత్పత్తి తగ్గుతుందం టున్నారు. గత నెల రోజుల కిందట 5.50 రూపాయలు ఉన్న గుడ్డు ధర నేడు రూ. 6.66కి చేరుకుంది. ఉత్పత్తి తగ్గిన కారణంగా వచ్చే కొద్ది రోజులు గుడ్డు ధర ఇంకా పెరిగే అవకాశం ఉందంటున్నారు.

**'మధ్యాహ్నం'లో కనిపించని గుడ్డు**

మధ్యాహ్న భోజనంలో గుడ్డు కనిపించడం లేదు. గుడ్డు ధర పెరగడమే దీనికి కారణమటున్నారు. మధ్యాహ్న భోజన కార్యక్రమంలో వారానికి మూడు సార్లు ఇవ్వాల్సిన గుడ్డు కొన్ని చోట్ల రెండు, మరి కొన్ని చోట్ల ఒకటి ఇస్తుండగా.. చాల చోట్ల ఒకటి కూడ ఇవ్వడం లేదని తెలుస్తోంది. జిల్లాలోని 1,377 పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తున్నారు. ఇందులో 124 స్కూళ్లలో అక్షయ పాత్ర ద్వారా భోజనం అందుతుంది. జిల్లాలో 1,78,411 ముంది విద్యార్థులకు గాను 1,73,254 మంది విద్యార్థులు మధ్యాహ్న భోజనానికి హాజరవుతున్నారు. మార్కెట్‌లో కోడి గుడ్డు ధర 6.60 రూపాయలు ఉండగా.. ప్రభుత్వం 6 రూపాయలే చెల్లిస్తుంది. దీంతో మధ్యాహ్న భోజన నిర్వహకులు ఒక గుడ్డు వద్ద రూపాయి నష్టపోవాల్సి వస్తుంది.

# ప్రభుత్వ భూముల పరిరక్షణే లక్ష్యం

- **అక్రమ మట్టితవ్వకాలకు కఠిన చర్యలు**
- **ప్రజల ఫిర్యాదుతో రంగంలోకి రెవెన్యూ అధికారులు**
- **వెంచర్ పనులు తక్షణమే నిలిపివేత**

**మేడ్చల్, మేజర్ న్యూస్ (డిసెంబర్, 15):** ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరంగవరం గ్రామంలో ప్రభుత్వ భూమి నుంచి అక్రమంగా మట్టిని తవ్వి తరలిస్తున్నారన్న గ్రామ ప్రజల ఫిర్యాదులపై రెవెన్యూ అధికారులు తక్షణమే స్పందించారు. గ్రామస్తుల ఫిర్యాదు మేరకు




సోమవారం ఉదయం మేడ్చల్ ఆర్ఐ కుమార్ తన సిబ్బందితో కలిసి శ్రీరంగవరం గ్రామంలోని జనప్రియ వెంచర్‌ను సందర్శించారు. పరిశీలన అనంతరం ప్రభుత్వ సర్వే నంబర్ 218లోని భూమి ప్రభుత్వానికి చెందినదేనని, అక్కడ అక్రమంగా మట్టితోవ్వకాలు జరిగాయని నిర్ధారించారు. ఈ సందర్భంగా ఆర్ఐ కుమార్ మాట్లాడుతూ, ప్రభుత్వ భూముల్లో ఎలాంటి అక్రమ కార్యకలాపాలకు తావులేదని స్పష్టం చేశారు. వెంటనే వెంచర్‌లో కొనసాగుతున్న అన్ని పనులను తక్షణమే నిలిపివేయాలని ఆదేశించారు. అలాగే ప్రభుత్వ భూమి నుంచి అక్రమంగా మట్టి తవ్వకాలు జరిపిన వెంచర్ యాజమాన్యంపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ భూముల పరిరక్షణకు రెవెన్యూ శాఖ కట్టుదిట్టంగా వ్యవహరిస్తుందని, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. అక్రమాలకు పాల్పడితే ఎవరినీ ఉపేక్షించబోమని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# ఈ నెల 17వ తేదీన మూడవ విడత పోలింగ్




**మొదటిపేజీ తరువాయి...**

కుల్కచర్ల, పూడూర్, చౌడాపూర్, దోమ, మండలాల్లో చేయాల్సిన ఏర్పాట్ల పైన అదనపు కలెక్టర్‌లు లింగ్యా నాయక్,సుధీర్, ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి మండల స్పెషల్ అధికారులు, ఎంపిడిఓలు, తహసీల్దార్‌లతో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి మీటింగ్ ద్వారా రివ్యూ చేసి డిస్ట్రిబ్యూషన్ సెంటర్, పోలింగ్, కౌంటింగ్ మొదలగు అంశాల మీద దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో మెటీరియల్ పంపిణి ప్రణాళిక ప్రకారం సరిగ్గా జరగాలన్నారు. పిఎస్ వారీగా మెటీరియల్ నెంబర్ ప్రకారం ఉండాలని,పోలింగ్ అధికారులకు నాణ్యమైన ఆహారం, తదితర సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో అన్ని మౌలిక వసతులు ఉండేలా చూడాలన్నారు. కౌంటింగ్ వేగవంతం అయ్యేందుకు సరిపడే సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఉదయమే డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌కు చేరుకోవాలని, పోలింగ్ స్టేషన్ వారీగా మెటీరియల్ చెక్ చేసుకొని తీసుకోవాలని, మధ్యాహ్నం భోజనం అనంతరం పోలింగ్ స్టేషన్ లకు చేరుకోవాలన్నారు. పోలింగ్ రోజే ఉప సర్పంచ్ ఎన్నిక కూడా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్, కౌంటింగ్ కి సంబందించినరిపోర్ట్ లన్ని నిర్దేశిత సమయంలో ఫార్మాట్ లకు తగ్గట్టుగా టి పోల్‌లో సబ్మిట్ చేయాలన్నారు. ఎట్టి పరిస్థితిలో రీ కౌంటింగ్ చేయరాదని, సరియైన పద్ధతిలో కౌంటింగ్ జరిగేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. నోడల్ అధికారులు, ఆర్డీ ఓ,తహసీల్దార్‌లు, ఎంపీడీఓ లు, పోలీస్ అధికారులు, మండల స్పెషల్ అధికారులు,జోనల్ ఆఫీసర్‌లు, ఆర్వోలు, పిఓలు, ఓపిఓ లు, మైక్రో అబ్జర్వర్ లు, వివిధ శాఖలకి చెందిన అధికారులు సమన్వయముగా పని చేసి మూడవ విడత ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేలా కృషి చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్‌డిఓ శ్రీనివాస్, డిఆర్ఓ మంగీ లాల్, జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, నోడల్ అధికారులు తదితరులు ఉన్నారు.

# పచ్చదనం-ఆహ్లాద వాతావరణమే లక్ష్యంగా పనులపై సమీక్ష...

- **"చందన చెరువు అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి"**
- **"రూ.2.25 కోట్ల నిధులతో చెరువుకు సమగ్ర రూపు: ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి"**

**బాలాపూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 15):** మహేశ్వరం నియోజకవర్గంలోని చందన చెరువు అభివృద్ధి పనులను త్వరగతిన పూర్తి చేయాలని మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం ఆమె చందనం చెరువును ప్రత్యక్షంగా సందర్శించి,



జరుగుతున్న పనులు, భవిష్యత్ ప్రణాళికలపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి విలేకరులతో మాట్లాడుతూ.. 2021 సంవత్సరంలో చెరువు అభివృద్ధికి ప్రతిపాదనలు పంపగా, ప్రస్తుతం రూ.2 కోట్ల 25 లక్షలు మంజూరు అయ్యాయని తెలిపారు. ఈ నిధులతో చెరువు కట్ట లోపలి భాగాన్ని చుట్టూ రాళ్లతో పటిష్టంగా నిర్మించి, బయట నుంచి డ్రైనేజీ నీళ్లు చెరువులోకి రాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే బాటసారులు, స్థానిక ప్రజలకు అనుకూలంగా వాకింగ్ ట్రాక్‌లు, బాటలు ఏర్పాటు చేయాలని, చెరువు చుట్టూ పచ్చని చెట్లు నాటి హరిత వాతావరణాన్ని సృష్టించాలని తెలిపారు. భద్రత కోసం వీధి దీపాలు అమర్చడంతో పాటు, చెరువు పరిసరాలు ఆహ్లాదకరంగా మారేలా సమగ్ర అభివృద్ధి పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రజలకు విశ్రాంతి, వినోదం కల్పించే విధంగా చెరువును అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొంటూ, పనుల్లో నిర్లక్ష్యం వహించకుండా నిర్దేశిత కాలంలో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మీర్ పేట్ సర్కిల్ బీఆర్ఎస్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు అర్కల భూపాల్ రెడ్డి, బొక్క రాజేందర్ రెడ్డి, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సునీత, విజయలక్ష్మి, అంజయ్య, అనిల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ కాంగ్రెస్‌లో వార్

**● రాజశేఖర్ రెడ్డి వర్సెస్ సుధాకర్ రెడ్డి**
**● ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఆవరణలో ఫ్లెక్సీలలో సుధాకర్ రెడ్డి ఫోటోలను చింపేసిన రాజశేఖర్ రెడ్డి వర్గీయులు**

**వికారాబాద్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 15):** వికారాబాద్ కాంగ్రెస్‌లో గత కొన్ని రోజుల నుండి వార్ కొనసాగుతుంది. ఈ వార్ జిల్లా అధ్యక్ష పదవి కేటాయింపు ప్రక్రియ నుండి మరింత ముదిరింది. వికారాబాద్ పట్టణ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, మండల అధ్యక్షులు రాజశేఖర్‌ల మధ్య ఘర్షన సోమవారం జరిగిన సంఘటనతో బట్టబయలైంది. తాజాగా జరిగిన స్థానిక ఎన్నికలలో వికారాబాద్ మండలం మదన్‌పల్లి గ్రామంలో రాజశేఖర్ రెడ్డి (తల్లి విజయలక్ష్మి)ని ఓడించాలని సుధాకర్ రెడ్డి మాట్లాడిన ఆడియో రికార్డు వైరల్‌గా మారింది. ఈ ఆడియో వైరల్ కావడంతో ఇద్దరి మధ్య ఘర్షన మరింత ముదిరింది. సోమవారం నూతన సర్పంచ్‌లు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను మర్యాదపూర్వకం గా కలవడానికి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి వచ్చారు. అందులో వికారాబాద్ మండలం మదన్‌పల్లి గ్రామం నుండి కూడా గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి తల్లి విజయలక్ష్మి తన అనుచరులతో స్పీకర్‌ను కలవడానికి వచ్చారు. దీంతో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఆవరణలో ఉన్న ఫ్లెక్సీలలో ఉన్న సుధాకర్ రెడ్డి ఫోటోలను రాజశేఖర్ రెడ్డి వర్గీయులు చింపేశారు. సుధాకర్ రెడ్డి ఫ్లెక్సీలు చింపేయడంతో ఇరు వర్గాల మధ్య గొడవకు దారి తీసింది. తమను ఓడించాలని మదన్‌పల్లి గ్రామంలో అనేక రకాలుగా సుధాకర్ రెడ్డి పైరావీలు చేశారని రాజశేఖర్ రెడ్డి బహిరంగంగా మండిపడ్డారు. ఒకే పార్టీలో ఉండి తమకు వ్యతిరేక కార్యకలాపాలు చేయడం ఏమిటని మీడియా ముందు ఆవేధన వ్యక్తం చేశారు. అదే సమ యంలో తమ ఫోటోను చింపేసిన విషయం తెలుసు కున్న సుధాకర్ రెడ్డి సుమారు 50 మంది కార్యకర్తలతో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాల యానికి చేరుకున్నారు. సుధాకర్ రెడ్డి రాకతో క్యాంప్ కార్యాలయంలో ఘర్షన వాతావరణం నెలకొంది. స్టేజీపై ఉన్న స్పీకర్ దగ్గరకు వెళ్లి రాజశేఖర్ రెడ్డి గతంలో తమకు వ్యతిరే క కార్యాకలాపాలు చేశాడని స్పీకర్‌కు వివరించారు. దీంతో స్పీకర్ స్పందిస్తూ అతడిని రాజశేఖర్ రెడ్డిని స్పీకర్ చాంబారులోకి పిలిపించి ఇద్దరితో మాట్లాడా రు. 20 నిమిషాల తరువాత సుధాకర్ రెడ్డి క్యాంప్ కార్యాలయం నుండి వెళ్లిపోగా స్పీకర్ యదావిధిగా తన కార్యక్రమాన్ని కొనసాగించారు. ఏది ఏమైనా వికారాబాద్ కాంగ్రెస్ పార్టీలో పలువురు నాయకులు సుధాకర్ రెడ్డిల మధ్య వార్ కొనసాగుతుందని చెప్పవచ్చు. ఈ వ్యత్యాసం జిల్లా అధ్యక్ష పదవి కేటాయింపు ప్రక్రియ నుండే మొదలైనట్లు తెలుస్తుంది. కాంగ్రెస్ పార్టీలో ప్రస్తుతం జరుగుతున్న క్లిష్ట పరిస్థితుల్లో సుధాకర్ రెడ్డి ఎలా ముందుకు సాగుతారో వేచి చూడాల్సిందే.



సుధాకర్ రెడ్డి ఫోటోను తొలగిస్తున్న రాజశేఖర్ రెడ్డి వర్గీయులు

# లింగ నిర్ధారణకు అవకాశం లేదు

**● పీసీపీఎన్‌డీటీ చట్టం ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ● జిల్లా స్థాయి అడ్వైజరీ కమిటీ సమావేశంలో స్పష్టం**
**● డా. ఉమా గౌరి - జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి ... కమిటీ కన్వీనర్**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్, 15):** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి మరియు (పీసీపీఎన్‌డీటీ) కమిటీ కన్వీనర్ డా. ఉమా గౌరి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన జిల్లా స్థాయి అడ్వైజరీ కమిటీ (పీసీపీఎన్‌డీటీ) సమావేశంలో జిల్లాలోని ప్రైవేట్ వైద్యసంస్థల్లో గర్భధారణ పూర్వ మరియు గర్భస్థ పిండ నిర్ధారణ చట్టం నిబంధనల అమలు, నమోదు మరియు పునరుద్ధరణ ప్రక్రియలు, ఇటీవల నిర్వహించిన తనిఖీల నివేదికలు, వాటిపై తీసుకున్న చర్యలపై సమగ్రంగా చర్చించడం జరిగింది.

ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ,.. జిల్లాలో స్కాన్‌లు నిర్వహిస్తున్న ప్రతి ప్రైవేట్ వైద్యసంస్థ తప్పనిసరిగా పీసీపీఎన్‌డీటీ నమోదు లేదా పునరుద్ధరణ పూర్తి చేసుకోవాల్సిందేనని స్పష్టం చేశారు. లింగ నిర్ధారణ చేయడం గానీ, పీసీపీఎన్‌డీటీ చట్టాన్ని ఉల్లంఘించడం గానీ చేసిన వ్యక్తులు లేదా సంస్థలపై చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పీసీపీఎన్‌డీటీ నిబంధనల అమలులో భాగంగా వైద్యసంస్థలు తప్పనిసరిగా పాటించాల్సిన రికార్డుల నిర్వహణ విధానం, అవసరమైన ప్రమాణాలు, పరికరాలు, మానవ వనరులు, నమోదు కోసం కావాల్సిన పత్రాలపై కమిటీ సమగ్ర మార్గదర్శకాలను రూపొందించింది. చట్ట అమలులో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేదని కమిటీ స్పష్టంగా పేర్కొంది. సమావేశంలో కొత్తగా వచ్చిన దరఖాస్తులు, పునరుద్ధరణ దరఖాస్తులను కమిటీ పరిశీలించి ఆమోదించి, తదుపరి ఆదేశాల నిమిత్తం జిల్లా కలెక్టర్‌కు పంపినట్లు అధికారులు తెలిపారు.



అలాగే ఈ సమావేశంలో పీసీపీఎన్‌డీటీతో పాటు సరోగసి, గర్భస్రావ వైద్య ప్రక్రియ అంశాలపై కూడా విస్తృతంగా చర్చించి, ఆయా చట్టాల అమలులో తీసుకోవాల్సిన చర్యలపై కమిటీ స్పష్టమైన సూచనలు చేసింది.

ఈ సమావేశంలో డా. స్వర్ణలత ప్రసూతి వైద్య నిపుణురాలు, డా. స్వర్ణలత జన్యు నిపుణురాలు, ప్రోగ్రాం అధికారులు డా. గీత, డా. పవన్, వసంత రెడ్డి డిప్యూటీ డెమో, అలాగే సంబంధిత సెక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ముస్లిం స్మశాన వాటిక స్థలాన్ని వక్ఫ్ ఆస్తిగా ప్రకటించాలి

## తహసీల్దార్ రాంబాబుకు మాజీ సర్పంచ్ సయ్యద్ అంజద్ వినతి


తహసీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న మాజీ సర్పంచ్ సయ్యద్ అంజద్

**కొడంగల్, మేజర్ న్యూస్ (డిసెంబరు 15):** కొడంగల్ మండల పరిధిలోని పర్సాపూర్ గ్రామంలోని సర్వే నెం.43లో గల 25 గుంటల భూమిని ముస్లిం స్మశాన వాటిక స్థలాన్ని వక్ఫ్ ఆస్తిగా ప్రకటించాలని మాజీ సర్పంచ్ సయ్యద్ అంజద్ కోరారు. సోమవారం కొడంగల్ తహసీల్దార్ రాంబాబుకు ఆయన వినతి పత్రం అందించారు. గ్రామంలోని సర్వే నెం.43లో గల 25 గుంటల భూమి గత వంద సంవత్సరాలకుపైగా ముస్లిం సమాజానికి చెందిన స్మశాన వాటిక (ఖబ్రస్తాన్)గా ఉందన్నారు. ఇట్టి భూమిలో పూర్వీకుల సమాధులు ఉండటం, పర్సాపూర్ గ్రామ ముస్లింలు అంత్యక్రియల నిమిత్తం ఈ స్థలాన్ని ఉపయోగిస్తున్నారని తెలిపారు. అయితే ఈ భూమి ఇప్పటి వరకు వక్ఫ్ రికార్డుల్లో అధికారికంగా నమోదు కాలేదన్నారు.

ఈ కారణంగా ఖబ్రస్తాన్ భూమి పరిరక్షణలో సమస్యలు తలెత్తుతు న్నాయన్నారు.

సర్వే నెం.43లోని స్థల పరిశీలనతో వక్ఫ్ ఆస్తిగా గుర్తించి నోటిఫికేషన్ జారీ చేయాలని కోరారు. అదే విధంగా వక్ఫ్ రికార్డుల్లో నమోదు చేసి అధికారిక పరిరక్షణ కల్పించాలన్నారు. ఎలాంటి ఆక్రమణలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

## మీ బిడ్డగా నన్ను ఆశీర్వదించండి

# అభివృద్ధిచేసి చూపిస్తా...

**● బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కంకరి రాజు...**


ప్రచారం నిర్వహిస్తున్న సర్పంచ్ అభ్యర్థి కంకరి రాజు.



**పరిగి.మేజర్ న్యూస్ (డిసెంబర్ 15):** మీ బిడ్డగా సర్పంచ్ ఎన్నికల్లో ఆశీర్వ దించి గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని జాఫర్ పల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కంకరి రాజు అన్నారు. సోమవారం గ్రామంలో విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నిస్వార్ధంగా ప్రజాసేవ చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చానని ప్రతి ఒక్కరు ఆదరించి ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి వాడలో డ్రైనేజీ సిసి రోడ్లు వేయడంతోపాటు విద్య వైద్య రంగాలకు ప్రత్యేక కృషి చేస్తానన్నారు. ప్రజల కోరిక మేరకు సర్పంచ్ అభ్యర్థిగా ఎన్నికల్లో నిలిచానని అందరి నమ్మకాన్ని వమ్ము చేయకుండా అభివృద్ధికి కృషి చేస్తానని ప్రతి ఒక్కరూ తనకు పట్టం కట్టాలని కోరారు. తనకు కేటాయించిన ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## మీలో ఒక్కరిని గెలిపిస్తే సేవకురాలిని..

## కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పల్లవి విజయ్



**పరిగి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 15).** మీ అందరిలో ఒక్కరిని నిత్యం మీ మధ్యలో కలిసి ఉండేవారిని బసిరెడ్డి పల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా నన్ను గ్రామ పంచాయతీ ప్రజలందరూ కుటుంబ సభ్యురాలిగా భావించి ఆశీర్వదించి ఒక్క అవకాశం ఇవ్వాలని సర్పంచ్ అభ్యర్థి పల్లవి విజయ్ కోరారు. రేపు జరిగే ఎన్నికల్లో కత్తెర గుర్తుకు ఓటేసి సర్పంచిగా తనను గెలిపించాలని కోరారు. గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బసిరెడ్డి పల్లి గ్రామ ప్రజ లందరూ ఆదరించి సర్పంచిగా గెలిపిస్తే.. మీ చెల్లిగా మీలో ఒక్కరిగా నిరంతరం గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామపంచాయతీ అభివృద్ధికి కష్టపడతానని తెలిపారు. బసిరెడ్డి పల్లి గ్రామాన్ని అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానన్నారు.

## జామియా మజీద్ సొసైటీ ఆద్వర్యంలో నూతన క్యాలండర్ ఆవిష్కరణ


నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న జామియా మజీద్ సోసైటి సభ్యులు

**వికారాబాద్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 15):** జామియా మజీద్ సొసైటీ వికారాబాద్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను అధికారికంగా విడుదల చేశారు. ఈ క్యాలెండర్‌ను వికారాబాద్ పట్టణంలో పరిసర ప్రాంతాల్లో ప్రముఖులకు అలాగే కొన్ని దుకాణాల్లో పంపిణీ చేయాలని కమిటి సభ్యులు నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో అల్హాజ్ వాసే సాహేబ్, అల్హాజ్ పాషా సాహేబ్, అల్హాజ్ ఒమర్ సాహేబ్, రౌఫ్ సాహేబ్, మొహిద్ సాహేబ్ మరియు సర్ఫరాజ్ సాహేబ్,యాసీన్ సాహబ్ పాల్గొన్నారు.




# మార్షల్ ఆర్ట్ సత్తా చాటిన భీమేష్

గండిపేట్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 15) జపాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈనెల 14వ తేదీన సెనై ?స ధ్యానం కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్ డోజో పోటీలో చిన్నారి భీమేష్ ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రధమ స్థానం సాధించాడు. భీమేష్ ని సి ఎఫ్ హెచ్ అకాడమీ శిక్షణ గురువు క్రిస్టఫర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కొల్కులపల్లి సమగ్రాభివృద్ధే లక్ష్యంగా కృషి

- గ్రామస్థుల హితానికి రూ. కోటి విలువైన సొంత భూమిని విద్యుత్ సబ్‌స్టేషన్‌కు విరాళమిచ్చాం
- తన తండ్రి, పూర్వపు ఆమనగల్లు పంచాయతి సమితి అధ్యక్షులు దివంగత భట్టు రుక్మారెడ్డి పట్టుదల, కృషితో కొల్కులపల్లిలో గ్రామీణ వికాస్‌బ్యాంకు ఏర్పాటు
- గత ప్రభుత్వహాయంలో ఎంపిటిసిగా తాను, సర్పంచ్‌గా తన సతీమణి భట్టు అనురాధరెడ్డి కోట్ల రూపాయలతో కొల్కులపల్లిలో ఆలయాల పునఃనిర్మాణం, పాఠశాలల అభివృద్ధికి పాటుపడ్డాం
- గడిచిన రెండేళ్ళ కాలంగా పదవులతో నిమిత్తం లేకుండ ఎమ్మెల్యే కసిరెడ్డి సహకారంతో కొల్కులపల్లికి మొదటి విడతలో 40 ఇందిరమ్మ ఇండ్లు మంజూరుచేయించాం
- రాబోవు రోజుల్లో రాజీవ్‌నగర్‌తాండ రోడ్డును బిటిగా మార్చి, కొల్కులపల్లికి లింక్ రోడ్లను పునరుద్ధరిస్తాం
- గ్రామాభివృద్ధికి పరితపించే కాంగ్రెస్ బలపర్చిన భట్టు అనురాధరెడ్డిని మరోమారు సర్పంచ్‌గా, కాంగ్రెస్ ప్యానెల్ వార్డుసభ్యుల అభ్యర్థులను గెలిపించాలి : ఏఎంసి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి



కాంగ్రెస్ అభ్యర్థులకు మద్ధతుగా ఓట్లు వేయాలని కోరుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి


ప్రజలనుద్దేశించి మాట్లాడుతున్న ఏఎంసి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి

మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 15):దశాబ్దాల కాలంగా పదవులతో నిమిత్తం లేకుండ సేవాభావం, గ్రామాభివృద్ధి, ప్రజాసంక్షేమమే సంకల్పంగా ఆమనగల్లు పూర్వపు పంచాయతి సమితి అధ్యక్షులు, మాడ్గుల మాజీ ఎంపిపి దివంగత భట్టు రుక్మారెడ్డి అడుగుజాడల్లో ముందుకు సాగుతున్న కాంగ్రెస్ బలపర్చిన కొల్కులపల్లి సర్పంచ్ అభ్యర్థినీ భట్టు అనురాధరెడ్డి, కాంగ్రెస్ ప్యానెల్ వార్డుసభ్యుల అభ్యర్థులను ఈనెల 17న జరిగే ఎన్నికల్లో ప్రజలంతా భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్, మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి కోరారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అప్పటి కల్వకుర్తి ఎమ్మెల్యే దివంగత ఎడ్మ కిష్టారెడ్డి, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చల్లా వంశీచంద్‌రెడ్డిల హాయంలో కొల్కులపల్లిలో విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి ప్రభుత్వ స్థలం అందుబాటులో లేకపోవడంతో ప్రధాన రహదారిని ఆనుకునువున్న కోటి రూపాయల విలువచేసే 30గుంటల తన సొంత భూమిని గ్రామస్థులు, రైతుల ప్రయోజనార్థం విరాళంగా అందజేసినట్లు ఆయన వివరించారు. మాడ్గుల మండలం కొల్కులపల్లి గ్రామంలో సోమవారం కాంగ్రెస్ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థినీ భట్టు అనురాధకిషన్‌రెడ్డి, వార్డుసభ్యుల అభ్యర్థులకు మద్ధతుగా విజయడైరీ చైర్మన్ బొజజ సాయిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ కారింగ ధనయ్యగౌడ్, మాజీ ఎంపిటిసి మొగుతాల అలివేలుపర్వతాలుగౌడ్, కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరై కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులకు ఓట్లు వేసి సర్పంచ్‌గా, వార్డుసభ్యులుగా గెలిపిస్తే కొల్కులపల్లి మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. అనంతరం గ్రామంలోని జెండా కూడలి వద్ద జరిగిన కార్యక్రమంలో ఏఎంసి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ హాయంలో కాంగ్రెస్ ఎంపిటిసిగా తాను, సర్పంచ్‌గా తన సతీమణి అనురాధరెడ్డి కొల్కులపల్లి గ్రామాభివృద్ధికి శాయశక్తులా కృషిచేసినట్లు తెలిపారు. గ్రామంలో గుడి, బడి బాగున్నప్పుడే శాంతి సామరస్యాలు వెల్లివిరిసి విద్యాభివృద్ధితో పాటు గ్రామస్థులకు మేలు కలుగుతుందని సంకల్పించి తమ సొంత నిధులతో పాటు గ్రామస్థులు, దాతల సహకారంతో కొల్కులపల్లిలో రామలింగేశ్వరస్వామి, పాత హనుమాన్‌దేవాలయం, కోటమైసమ్మ, కనకదుర్గా దేవాలయాలను పునఃనిర్మించినట్లు తెలిపారు. అదేవిధంగా గ్రామపంచాయతి పరిధిలోని రాజీవ్‌నగర్‌తాండలో తమ సొంత నిధులు సుమారు 12లక్షల రూపాయలు వెచ్చించి తుల్జాభవానీ మాత ఆలయాన్ని నిర్మించినట్లు, గత రెండేళ్ళ కాలంగా పెండింగ్‌లో ఉన్న అయ్యప్పదేవాలయ నిర్మాణానికి తమ సొంత నిధులతో పాటు దాతల సహకారంతో పూర్తిచేయనున్నట్లు ఆయన వివరించారు. అంతేగాకుండ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో ప్రభుత్వం ద్వారా 50లక్షల రూపాయల నిధులు, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో 25లక్షల రూపాయలతో పాటు దాతల సహకారంతో మొత్తంగా సుమారు కోటి రూపాయల నిధులతో అధనపు గదులు, డైనింగ్‌హాల్, విద్యార్థినీ, విద్యార్థులకు మరుగుదొడ్లు, మూత్రశాలలు, ప్రహరీగోడ నిర్మాణాలను పూర్తిచేసినట్లు తెలిపారు. సర్పంచ్, ఎంపిటిసిలుగా తమ పదవీకాలం పూర్తయి రెండేళ్ళు గడుస్తున్నా నేటికి గ్రామస్థులందరికి నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యలు, సాదక బాదకాల్లో భాగస్వాములమవుతున్నట్లు బికెఆర్ వివరించారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం అధికారంలో ఉన్నందున కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మొదటి విడతగా కొల్కులపల్లికి 40 ఇందిరమ్మ ఇండ్లు మంజూరుచేయించుకోవడం జరిగిందని, రాబోవు రోజుల్లో మరో 50 ఇందిరమ్మ ఇండ్లను మంజూరుచేయించుకొని కొల్కులపల్లిని పూరిగుడిసెలు లేని గ్రామంగా తీర్చిదిద్దుతామని ఏఎంసి మాజీ చైర్మన్ వివరించారు. రాబోవు రోజుల్లో రాజీవ్‌నగర్‌తాండకు బిటిరోడ్డు నిర్మాణంతో పాటు గ్రామానికి ఉన్న లింక్‌రోడ్ల మరమ్మత్తులు చేపట్టి పునరుద్ధరించనున్నట్లు చెప్పారు. తమ కుటుంబానికి పదవులు ముఖ్యం కాదని, నిస్వార్థంగా ప్రజాసేవ చేయాలన్న తలంపు, తపనతో ముందుకు సాగుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. కొల్కులపల్లి సమగ్రాభివృద్ధిని కోరుకునే ప్రతి ఒక్కరు ఈనెల 17న ఉదయం 7గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు జరిగే ఎన్నికల్లో ఉంగం గుర్తుకు ఓటు వేసి సర్పంచ్‌గా భట్టు అనురాధరెడ్డిని , అదేవిధంగా 12 వార్డుల్లో పోటీచేస్తున్న కాంగ్రెస్ మద్ధతు అభ్యర్థులందరిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వార్డుసభ్యులుగా బరిలో ఉన్న అభ్యర్థులు మొగుతాల చంద్రయ్యగౌడ్, చిలుకరాజు అనూషమహేష్, రెడ్డమోని అలివేలురాజు, బుర్రి మహేశ్వరీకరుణాకర్, మొగుతాల దేవేందర్‌గౌడ్, జెనిగెల దుర్గాప్రసాద్‌యాదవ్, పడాల మైసమ్మక్రిష్ణయ్య, మేరావత్ సంతోష్, పుల్లెమల్ల అలివేలుయాదయ్య, పడాల శివాణీనరేష్, పోలె యాదయ్య, ఏనుక శ్రీశైలంతో పాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుమ్మడవెల్లి జంగయ్య, మసున ధనయ్య, గ్రామస్థులు, మహిళలు పాల్గొన్నారు.


కొల్కులపల్లిలో భట్టు అనురాధరెడ్డికి మద్ధతుగా గ్రామస్థుల ర్యాలీ

## గ్రామానికి సేవ చేసే అవకాశం ఇవ్వండి...

**బ్యాట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించండి : సర్పంచ్ అభ్యర్థి వీరా నాయక్**



మహేశ్వరం మేజర్ న్యూస్, (డిసెంబర్ 15): గ్రామానికి సేవ చేసే అవకాశం ఇవ్వండి మరింత అభివృద్ధి చేస్తానని సర్పంచ్ అభ్యర్థి వీరానాయక్ తెలిపారు. గంగారం గ్రామ ప్రజలు తనను ఆశీర్వదించి బ్యాట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని సర్పంచ్ వీర నాయక్ పేర్కొన్నారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ బ్యాటు గుర్తుకు ఓటు వేయాలని మద్దతు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మరో అవకాశం ఇచ్చి సర్పంచిగా గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని అన్నారు. ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండి సేవ చేస్తానని తెలిపారు.గ్రామ పెద్దల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని తెలిపారు. సర్పంచ్‌గా తనని గెలిపిస్తే.. గ్రామానికి ఏ సమస్య తలెత్తకుండా చూస్తానని అన్నారు. గ్రామంలో తాగునీరు వీధి దీపాలు సిసి రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపడతామని తెలిపారు. గ్రామంలో ఆర్థిక వనరులు సృష్టించి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. దశలవారీగా గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని అన్నారు. రోడ్డు కిరువైపులా వీధిదీపాలు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ నెల 17న జరిగే సర్పంచ్ ఎన్నికల్లో బ్యాట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## కార్యదర్శులకు కష్టమొచ్చింది..

- కార్యదర్శులకు భారంగా ఎన్నికల ఖర్చు
- అప్పులు తెచ్చి పంచాయతీ ఎన్నికల నిర్వహణ
- రూ. 30 వేలు నుంచి రూ. 50 వేల వరకు భారం




మంచాల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 15) : పంచాయతీ కార్యదర్శుల పరిస్థితి కక్కలేక.. మింగలేకలా తయారైంది. రెండేళ్లుగా సర్పంచ్‌లు లేకపోవడంతో గ్రామాల్లో సర్వం కార్యదర్శులే చూసుకుంటున్నారు. ఇప్పటికే గ్రామాల్లో అప్పులు తెచ్చి పెట్టిన పాత ఖర్చుల బిల్లులు రాక పతమతమవుతున్న తరుణంలో ఈ పంచాయతీ ఎన్నికలు వారికి తీవ్ర తలనొప్పిగా మారాయి. పంచాయతీ ఎన్నికల ఖర్చు అంతా కార్యదర్శులపై పడడంతో వారు మోయలేని భారంతో ఇబ్బందులు పడుతున్నారు. సర్పంచ్‌ల నామినేషన్ నుంచి పోలింగ్ కేంద్రాల వరకు ఖర్చులన్ని కార్యదర్శులే పెట్టుకోవల్సిన పిరిస్థితి ఏర్పడింది. నామినేషన్ల సమయంలో టెంట్లు, అధికారులకు సౌకర్యాలు పోలింగ్ కేంద్రాల్లో కరెంట్, మంచినీళ్లు, ఎన్నికల సిబ్బందికి భోజనాలు వంటి సౌకర్యాలు వారే జూసుకోవాలి. ఆర్థిక భారంతో పంచాయతీ కార్యదర్శులు "కక్కలేక.. మింగలేక" తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఇప్పటికే ఒక్కో కార్యదర్శిపై రూ. 30 వేల నుంచి రూ. 50 వేల వరకు ఖర్చు పెట్టగా , ఇంకా ఎన్ని పెట్టాల్సి వస్తుందోనని ఆందోళన చెందుతున్నారు. మండలంలోని 22 గ్రామాల్లో ఎన్నికల ప్రక్రియ సాగుతోంది. పెట్టిన ఖర్చులు ఎప్పుడు వస్తాయో, రావోనని కార్యదర్శులు ఆందోళన చెందుతున్నారు.

## ఆక్స్‌ఫర్డు పాఠశాలకు ఇన్నోవేటివ్ ఎక్సలెన్స్ ఆవార్డు







కొందుర్గు, మేజర్‌న్యూస్(డిసెంబర్ 15): మండల కేంద్రంలోని ఆక్స్‌ఫర్డు ఉన్నత పాఠశాలకు 2025-26 వ సంవత్సరానికి సంబంధించి ప్రతిష్టాత్మకమైన ఇన్నోవేటివ్ స్కూల్ ఎక్సలెన్స్ ఆవార్డు దక్కింది. హైదారాబాద్‌లోని హైటెక్స్‌లో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాల కరస్పాడెంట్ బొద్దు జోసఫ్‌కు ఎక్సలెన్స్ ఆవార్డును అందజేశారు. భావి భారత పౌరులకు బంగారు భవిష్యత్తును అందిస్తూ, దేశ నిర్మాణంలో ఆక్స్‌ఫర్డు పాఠశాల తన వంతు పాత్రను పోషిస్తుందని నిర్వాహకులు పాఠశాల యాజమాన్యాన్ని ప్రశంసించారు. విద్యారంగంలో అత్యుత్తమ ప్రమాణాలు పాటిస్తూ, విద్యార్థుల సమగ్ర వికసానికి ఆక్స్‌ఫర్డు ఉన్నత పాఠశాలఎంతో కృషి చేస్తుందని, అందులో భాగంగానే పాఠశాలకు ఎక్సలెన్స్ ఆవార్డు దక్కిందని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు, మండల కేంద్ర వాసులు పాఠశాల యజమాన్యానికి అభినందనలు తెలిపారు. తమకు సహకరిస్తున్న విద్యారుల తల్లిదండ్రులకు, కొందుర్గు మండల కేంద్ర వాసులకు ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపింది.

# అభివృద్ధి చేసే వారికి పట్టం కట్టండి...

- రేగడి మామిడిపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా..
- కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించండి
- సర్పంచ్ అభ్యర్థి లక్ష్మన్న గారి అంజిరెడ్డి





**పూడూర్ మేజర్ న్యూస్, (డిసెంబర్15):** కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని సర్పంచ్ అభ్యర్థి లక్ష్మన్న గారి అంజిరెడ్డి ప్రజలను కోరారు.సోమవారం మండల పరిధిలోని రేగడి మామిడిపల్లి గ్రామంలో తన మద్దతు దారులతో కలిసి కత్తెర గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటికి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గ్రామ పెద్దల సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాన ని అన్నారు.24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని తెలిపారు.ప్రతి సమస్యను సామరాశ పూర్వకంగా పరిష్కరిస్తానని తెలిపారు. ఒకసారి అవకాశం ఇవ్వండి గ్రామ రూపురేఖలు మారుస్తానని పేర్కొన్నారు. మండలంలోనే గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని భరోసా కల్పించారు.ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలందరికీ అందేలా చూస్తారని తెలిపారు. గ్రామాన్ని అంచలంచలుగా అభివృద్ధి పథంలో నడిపిస్తానని తెలిపారు.

**రేగడి మామిడిపల్లి సర్పంచ్‌గా గెలిపించండి..**

అభ్యర్థి లక్ష్మన్న గారి అంజిరెడ్డి: 1.వీధి దీపాలు తాగునీరు సిసి రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు మొదటి ప్రాధాన్యతగా చేపడతానని తెలిపారు.

2 .రేగడి మామిడిపల్లి, బార్లపల్లి గ్రామల ప్రజలు వర్షాకాలంలో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గెలిచిన వెంటనే మండల జిల్లా నాయకుల సహకారంతో చెన్గోముల్ వాగుపై బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు.

3. గ్రామంలోని స్మశాన వాటిక వరకు సిసి రోడ్లు ఏర్పాటు చేసి,స్మశాన వాటిక వద్ద బోర్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.

4. ఎస్సీ/బీసీ కాలనీలో కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణాన్ని ఏర్పాటు చేస్తానని అన్నారు.

5. ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపుతానని తెలిపారు.

6. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

7. విద్యార్థులకు పాఠశాలకు మౌలిక వనరుల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు.

8. చదువుకునే విద్యార్థులకు రవాణా సౌకర్యం లేక ఎంతో ఇబ్బంది పడుతున్నారని విద్యార్థులను, రైతులను దృష్టిలో ఉంచుకొని గ్రామానికి బస్సు సౌకర్యం ఏర్పాటుకు తోడ్పడతానని తెలిపారు.

9. సన్న,చిన్నకారు రైతుల పంట పొలాలకు వెళ్లడానికి దారి ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు.

10. మహిళా సంఘాలకు భవన నిర్మాణం, పేదలందరికీ మెరుగైన వైద్యం అందించడానికి హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేస్తానని అందిస్తానని భరోసా ఇచ్చారు.

11. నేరాల నియంత్రణ కొరకు గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తానని తెలిపారు.

12. గ్రామ పెద్దల సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని అన్నారు.

13. శాంతియుత వాతావరణం లో ఈ సమస్య ఉన్న తన సమస్యల పరిష్కరిస్తానని ప్రజలందరికీ అందుబాటులో ఉండి సేవ చేస్తానని తెలిపారు

14. రేగడి మామిడిపల్లి నుండి ఘనపూర్ గ్రామం వరకు బీటీ రోడ్ కొరకు కృషి చేస్తానని తెలిపారు.

15. పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తానని అన్నారు. ఈనెల 17న జరిగే సర్పంచ్ ఎన్నికల్లో కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మహిపాల్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ఆంజనేయులు, యువజన సంఘాల సభ్యులు, మహిళా సంఘాలు, యువకులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# సేవకురాలిగా ప్రజల కోసం పని చేస్తా...

- గడిసింగపూర్ గ్రామ అభివృద్ధి కోసం సర్పంచ్‌గా అవకాశం ఇవ్వండి...
- బిఆర్ఎస్ బలపరిచిన గడిసింగాపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి, మాజీ ఎంపీపీ పుల్లాకి జ్యోతి...






ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న సర్పంచ్ అభ్యర్థి మాజీ ఎంపీపీ పుల్లాకి జ్యోతి.

**పరిగి, మేజర్ న్యూస్.(డిసెంబర్15):** గడిసింగాపూర్ గ్రామ అభివృద్ధి కోసం సర్పంచ్‌గా తనకు ఒక అవకాశం ఇవ్వాలని గ్రామాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తానని బిఆర్ఎస్ పార్టీ మద్దతుతో సర్పంచ్‌గా బరిలో నిలిచిన మాజీ ఎంపీపీ పుల్లాకి జ్యోతి అన్నారు.

సోమవారం గ్రామంలోని వార్డుల్లో విస్తృతంగా పర్యటించి ఇంటింటా ప్రచారం చేపట్టారు. ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లను కలుసుకొని తాను సర్పంచ్‌గా గెలిపిస్తే చేపట్టే పనులను వివరించారు. గ్రామాన్ని సమగ్ర అభివృద్ధి చేస్తానని అన్నారు. ఎన్నికల్లో తనను ఆదరించి ఆశీర్వదించి సర్పంచ్‌గా గెలిపించాలని ఆమె గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు. గ్రామంలో నెలకొన్న సమస్యలన్నింటిని పరిష్కరించేందుకు ఎన్నికల్లో ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు జరుగుతుందని గ్రామంలోని ప్రతి వ్యక్తి రాజకీయాలు పక్కనపెట్టి గ్రామ అభివృద్ధి కోసం తనను సర్పంచ్‌గా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల్లో గెలిస్తే గ్రామ రూపురేఖలు మారుస్తామ న్నారు.

సర్పంచ్‌గా ఈ ఎన్నికల్లో తనను భారీ మెజారిటీతో గెలిపించి అభివృద్ధికి అండగా నిలవాల్సిందిగా గ్రామ ప్రజలను విజ్ఞప్తి చేశారు.

# కీసరకు సర్కిల్ చేయాలి

**ప్రజావాణిలో వినతి సమర్పించిన కీసర మండల భాజపా అధ్యక్షుడు కొల బాల్ రాజ్ యాదవ్**



**కీసర,మేజర్ న్యూస్, (డిసెంబర్ 15):** గ్రేటర్ హైదరాబాద్ విస్తరణలో భాగంగా రాష్ట్ర సర్కార్ నూతనంగా ఏర్పాటు చేస్తున్న కీసర డివిజన్‌ని సర్కిల్‌గా ఏర్పాటు చేయాలని కీసర మండల భాజాపా అధ్యక్షుడు కొల బాల్ రాజ్ యాదవ్ డిమాండ్ చేశారు. సోమవారం మెడ్చల్ జిల్లా కలెక్టరేట్ లో జరిగిన ప్రజావాణిలో భాజపా నేతలతో కలసి వినతిపత్రం అందజేశారు. జి.హెచ్‌ఎం.సి విస్తరణలో కీసరను నూతన డివిజన్ (1) ఏర్పాటు చేయడం శుభపరిణామం. కాగా ఉమ్మడి కీసర మండలంను దృష్టితో పెట్టుకొని డివిజన్‌గా గుర్తించిన కీసరకు సర్కల్‌గా కూడా ఏర్పాటు చేయాలని కోరారు. నాగారం డివిజన్ లో లక్ష వరకు జనాభా ఉందని అందులో నుండి రాంపల్లి డివిజన్ గా ఏర్పాటు చేసి అందులో శివారు గ్రామాలైన రాంపల్లి దాయరా, కరింగూడ, బోగారం గ్రామాలను కలుపుకొని నూతన డివిజన్ ఏర్పాటు చేయాలని వినతి సమర్పించారు. కార్యక్రమంలో మండల భాజాపా నేతలు పాల్గొన్నారు.

## మాదారంని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా...

**కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి, మాజీ సర్పంచ్ చిలకమారి వెంకటయ్య**




**పరిగి.మేజర్ న్యూస్ (డిసెంబర్ 15):** పరిగి మండలంలోనే మాదారం గ్రామాన్ని ఆదర్శంగా తీర్చి దిద్దుతానని మాదారం గ్రామ ప్రజలు ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించా లని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి, మాజీ సర్పం చ్ చిలకమారి వెంకటయ్య కోరారు. సోమవారం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఓటర్లతో మాట్లాడుతూ... మాదారం గ్రామాన్ని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రాం మోహన్ రెడ్డి సహకారంతో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని అందుకు గ్రామ ప్రజలు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. గ్రామంలో నెలకొన్న ప్రధాన సమస్యలను పరిష్కరిస్తానని మౌలిక వస్తువులు కల్పించి ప్రజల సమస్యలను పరిష్కరి స్తానన్నారు. గ్రామంలో సీసీ రోడ్లు, సీసీ కెమెరాల ఏర్పాటు, వీధిలైట్ల ఏర్పాటు చేస్తామన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పక్కాగృహం, పింఛన్లు సంక్షేమ పథకాలు ఎమ్మెల్యే సహకారంతో అందిస్తామన్నారు. గ్రామాన్ని ఎమ్మెల్యే సహకారంతో ఉత్తమ గ్రామపంచా యతీగా ఏర్పాటు చేస్తామని అన్నారు అందుకు ప్రజలందరూ సహక రించి ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. అలాగే గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన వార్డు సభ్యులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు.

## మంబాపూర్ గ్రామ అభివృద్ధికి సహకరిస్తా...

**– ప్రభుత్వ చీఫ్ విఫ్ పట్నం మహేందర్‌రెడ్డి**



**పెద్దేముల్,మేజర్ న్యూస్ (డిసెండర్ 15):** పెద్దేముల్ మండల మంబాపూర్ గ్రామ అభివృద్ధికి తమ వంతు పూర్తి సహకారం అందిస్తానని ప్రభుత్వ చీఫ్ విఫ్ పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం తాండూరు నియోజక వర్గ పర్యటనో భాగంగా మంబాపూర్ గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన భార్గవి శ్రీనివాస్, ఉప సర్పంచ్ మహమ్మద్ మోహిత్‌లు మాజీ ఎంపీటీసీ సభ్యుడు శ్రీనివాస్ అధ్వర్యంలో మహేందర్‌రెడ్డికి అంబెద్కర్ విగ్రహం స్వాగతం పలికారు.ఈ సందర్భంగా వారు శాలువతో మహేందర్‌రెడ్డిని సన్మానం చేశారు.అనంతరం గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.ప్రజలతో మమేకం అవ్వాలని, ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని పెర్కోన్నారు.అవసరం అయిన నిధులు తాము అందించేందుకు ఎల్ల వేళలా సిద్దంగా ఉంటానని మహేందర్‌రెడ్డి హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ధన్‌రాజ్, జ్యోతి, శ్రీదేవి, స్వరూప, ఆశోక్‌లతో పాటు తదితరులు పాల్గోన్నారు.

సూర్య
6
మంగళవారం
16 డిసెంబర్ 2025

# కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి : టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి

మహేశ్వరం,మేజర్‌న్యూస్(డిసెంబరు15): మహేశ్వరం మండంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక సంఖ్యలో సర్పంచ్ స్థానాలు గెలిచి సత్తాచాటుతమని అన్నారు.సోమవారం మండలంలో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేని మద్దతు లభించింది. కోళ్ళపడకల్, తుమ్మలురు, పెద్దమ్మ తండ మాణిక్యంగూడ గ్రామ కాంగ్రెస్ పార్టీ పంచాయతీ అభ్యర్థులను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువయ్యాయి. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు..మహేశ్వరం మండలంలో అత్యధిక పంచాయితీలను గెలిచి కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ నందిగామ నరసింహ , రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు ధనరాజ్ గౌడ్ హరిక్రిష్ణ గౌడ్ , యాదయ్య, ఇమ్రాన్ అలీ, ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ జోరుగా ప్రచారం


# జిల్లెలగూడ చెరువు కట్టపై రాజా బహదూర్ వెంకట రామారెడ్డి విగ్రహావిష్కరణ

- "గొప్ప సేవాభావానికి ప్రతీక రాజా బహదూర్ వెంకట రామారెడ్డి : సబితా ఇంద్రారెడ్డి" - "తెలంగాణ పోలీస్ వ్యవస్థకు మార్గదర్శకుడు: చల్లా నర్సింహారెడ్డి"




బాలాపూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 15): జిల్లెలగూడ సర్కిల్ లో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో జిల్లెలగూడ చందన చెరువు కట్టపై ఏర్పాటు చేసిన రాజా బహదూర్ వెంకట రామారెడ్డి విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా స్థానిక శాసనసభ్యురాలు పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర టీయూఎఫ్ఐడీసీ కార్పొరేషన్ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి పలువురు నేతలు హాజరయ్యారు.ఈ సందర్భంగా చల్లా నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. రాజా బహదూర్ వెంకట రామారెడ్డి 1869 ఆగస్టు 22న వనపర్తి జిల్లా కొత్తకోట మండలంలోని కొత్తకోట గ్రామంలో జన్మించారని తెలిపారు. అతి చిన్న వయసులోనే తల్లిని కోల్పోయి రాయినిపేటలో అమ్మమ్మ కృష్ణమ్మ వద్ద పెరిగిన వెంకట రామారెడ్డి నిజాం పరిపాలనలో పోలీసు ఉన్నతాధికారిగా పనిచేసి నిజాం ప్రభువుకువిశ్వాసపాత్రులయ్యారని, ప్రజలకు అనేక రంగాల్లో సేవలందించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు.నిజాం రాజుల ఏడు తరాల పాలనలో హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ (కొత్వాల్)గా నియమితులైన మొదటి హిందువుగా వెంకట రామారెడ్డి చరిత్రలో నిలిచారని తెలిపారు. 20వ శతాబ్దం ప్రారంభంలో 14 సంవత్సరాలు హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్‌గా పనిచేస్తూ శాంతిభద్రతల పరిరక్షణతో పాటు సామాజిక సేవల్లోనూ కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. గ్రామీణ విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం రెడ్డి హాస్టల్‌ను స్థాపించి ఎందరో యువత భవిష్యత్తుకు బాటలు వేసిన మహానుభావుడని అన్నారు. ఆయన సేవలకు గుర్తింపుగా తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ స్టేట్ పోలీస్ అకాడమీకి రాజా బహదూర్ వెంకట రామారెడ్డి పేరు పెట్టిందని తెలిపారు.ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. రాజా బహదూర్ వెంకట రామారెడ్డి జీవితం యువతకు స్ఫూర్తిదాయకమని, వారి సేవా భావం తరతరాలకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఇలాంటి మహనీయుల విగ్రహావిష్కరణలు సమాజంలో చైతన్యం నింపుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో విగ్రహ దాతలు చల్లా ప్రభాకర్ రెడ్డి, చల్లా శ్రీనివాస్ రెడ్డి, రెడ్డి సంఘం నాయకులు బొక్క రాజేందర్ రెడ్డి, పోరెడ్డి జంగారెడ్డి, జై సింహా రెడ్డి, చప్పిడి జంగారెడ్డి, జిల్లెల దామోదర్ రెడ్డి, అర్కల కాశీనాథ్ రెడ్డి, బెడదల సురేందర్ రెడ్డి, పోరెడ్డి సుధాకర్ రెడ్డి, మల్లెల విజయభాస్కర్ రెడ్డి, నాందారి ప్రభాకర్ రెడ్డి, మీర్ పేట్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు విజయ వర్ధన్ రెడ్డి, పైళ్ల శేఖర్ రెడ్డి, సుభాష్ రెడ్డి, చల్లా విశాల్ రెడ్డి, చల్లా వినీత్ రెడ్డి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమం జిల్లెలగూడ ప్రాంతంలో చారిత్రక ఘట్టంగా నిలిచిందని పాల్గొన్న వారు పేర్కొన్నారు.

# చీటీలు పంచుతూ..అవగాహన పెంచుతూ

- ఓటర్లకు పోల్ చీటీలు
- ఇంటింటికి తిరిగి బిఎల్‌వోల పంపిణీ
- పోలింగ్ శాతం పెరిగేలా చర్యలు



మంచాల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 15) : మండలంలో గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించిన పోల్‌చీటీల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం నుంచి బిఎల్‌వోలు ప్రారంభించారు. పోల్ చీటీలను ఓటర్లకు అందజేయడంతో పాటు ఓటుపై చైతన్యం కల్పిస్తూ పోలింగ్ శాతం పెరిగేలా చర్యలు చేపడుతున్నారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేయాలని అవగాహన కల్పిస్తున్నారు.

★ పోల్ చీటీల పంపిణీ ప్రారంభం మండలంలో ఈ నెల 17న మూడో విడత ఎన్నికలు నిర్వహిస్తుండటంతో ఓటర్లకు బిఎల్‌వోలు పోల్‌చీటీలు పంపిణీ చేపట్టారు. ఆయా గ్రామాల్లోని బిఎల్‌వోలుగా పనిచేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, ఆశావర్కర్‌లు కారోబార్‌లు , ఇతర పంచాయతీ సిబ్బంది తమ పరిధిలోని ఓటర్ల ఇంటికి స్వయంగా వెళ్లి పోల్‌చీటీలను అందిస్తున్నారు. పంచాయతీ ఎన్నికల్లో తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాల్సిందిగా ఓటర్లకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# మండల ఉప సర్పంచ్ ఎన్నికలు పూర్తి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (డిసెంబర్ 15) మండలంలోని 13 గ్రామ పంచాయతీల ఉపసర్పంచ్ ఎన్నికలు ఆదివారం, సోమవారాలలో నిర్వహించారు. మండలంలోని ఆకుతోటపల్లి గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ స్థానం వాయిదా పడగా మిగిలిన ఉపసర్పంచ్ ల వివరాలను జిల్లా ఎన్నికల ఉప అధికారి, ఎంపీడీవో కుసుమ మాధురి వివరించారు. మండలంలోని చెన్నంపల్లి ఉప సర్పంచ్ గా గడుసు రాములయ్య, చింతలపల్లి ఉప సర్పంచ్ గా కొప్పు కుమార్, కోనాపూర్ ఉప సర్పంచ్ గా మాడుగుల రమేష్, కొత్త కుంట తండా ఉపసర్పంచ్ గా కేతావత్ సురేష్, మంగళపల్లి ఉపసర్పంచ్ గా వరి కుప్పల శ్రీనివాస్, మేడిగడ్డ తాండ ఉప సర్పంచ్ గా రాత్లావత్ విజయ్ కుమార్, పోలేపల్లి ఉపసర్పంచ్ కే .బుచ్చిరెడ్డి, రామ్ నుంతల ఉప సర్పంచ్ గా ఎల్. రాజేశ్వరి, సీతారాం నగర్ తాండ ఉప సర్పంచ్ గా దీపిక, శంకర్ కొండ తండా ఉపసర్పంచ్ గా నేనావత్ జ్యోతి, శెట్టిపల్లి ఉప సర్పంచ్ గా కృష్ణ ప్రసాద్, సింగంపల్లి ఉపసర్పంచ్ గా చింతకింది రవీంద్ర లను ఎన్నుకున్నట్లు ఆమె తెలిపారు.

# ఆర్కపల్లి గ్రామాభివృద్ధికి సేవకురాలిగా పనిచేస్తా

★ప్రజలంతా ఆశీర్వదించి సర్పంచ్‌గా గెలిపించాలని కాంగ్రెస్ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థినీ కల్లు భాగ్యలక్ష్మితిరుపతిరెడ్డి వినతి

మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 15):పదవుల కొరకు కాకుండ నిస్వార్థంగా ప్రజాసేవకై మీ ముందుకు వచ్చిన నన్ను ప్రజలంతా ఆశీర్వదించి సర్పంచ్‌గా గెలిపించాలని మాడ్గుల మండలం ఆర్కపల్లి గ్రామ కాంగ్రెస్ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థినీ కల్లు భాగ్యలక్ష్మితిరుపతిరెడ్డి కోరారు. గడిచిన 20యేండ్ల కాలంగా తన భర్త కల్లు తిరుపతిరెడ్డి యువజన కాంగ్రెస్ మండలనేతగా, ఆర్కపల్లి కాశీవిశ్వేశ్వర వీరాంజనేయస్వామి ఆలయకమిటి సభ్యులుగానే కాకుండ కులమతాలకు అతీతంగా ప్రజలందరితో కలిసిమెలిసి ఉంటూ ఆర్కపల్లి అభివృద్ధికి, ప్రజాసమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నట్లు ఆమె తెలిపారు.ఈమేరకు గ్రామపంచాయతి ఎన్నికల ప్రచారం చివరిరోజు సోమవారం ఆర్కపల్లి గ్రామంలో కాంగ్రెస్ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థినీ కల్లు తిరుపతిరెడ్డికి మద్ధతు కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులతో పాటు కెటిఆర్ మిత్రబృందం, మాజీ ప్రజాప్రతినిధులు, మహిళలు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామ కూడలిలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద సర్పంచ్ అభ్యర్థినీ మాట్లాడుతూ ఈనెల 17న జరిగే ఎన్నికల్లో ప్రజలంతా తనను సర్పంచ్‌గా, కాంగ్రెస్ మద్ధతు వార్డుసభ్యుల అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపిస్తే స్థానికంగా అందుబాటులో ఉంటూ ఎవరికి ఏ ఆపద వచ్చినా ఆదుకోవడంతో పాటు గ్రామా భివృద్ధికి పాటు పడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్కపల్లి మాజీ ఏకగ్రీవ వార్డుసభ్యులు సిరుసవాడ సతీష్ ప్రజాపతి, వార్డుసభ్యుల బరిలో ఉన్న కాంగ్రెస్ బలపర్చిన ఆశావాహులు బండ శ్రీశైలం, ఎం. లక్ష్మణాచారి, మొగిల్ల ప్రేమలతబిక్కయ్య, ఎస్.కె. జానీ, తోలు రవీందర్, సీతరాధమ్మప్రశాంత్, గ్యార మహేందర్, ఏర్పుల సంధ్యారాణిసుధాకర్, యాచారపు అరవింద్‌గౌడ్, కనగంటి జంగమ్మరాంరెడ్డి, కెటిఆర్ మిత్రబృందం, నాయకులు, మహిళలు పాల్గొన్నారు.



## తుర్కయంజాల్ సర్కిల్‌ను నాలుగు వార్డులుగా విభజించాలని జిహెచ్ఎంసి కమీషనర్‌కు వినతిపత్రం అందజేసిన బీజేపీ నాయకులు



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( డిసెంబర్ 15 ) : తుర్కయంజల్ మున్సిపాలిటీని జిహెచ్ఎంసిలో విలీనం చేసేందుకు సంబంధించిన వార్డుల పునర్విభజన ముసాయిదాపై భారతీయ జనతా తుర్కయంజాల్ శాఖ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది.సోమవారం తుర్కయంజాల్ సర్కిల్ అధ్యక్షులు ఎలిమినేటి నర్సింహా రెడ్డి ఆధ్వర్యంలో తుర్కయంజాల్ సర్కిల్ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేస్తున్నటువంటి వార్డుల విభజనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి సాంకేతికత లేకుండా, ప్రజా అభిప్రాయం సేకరించకుండా వార్డుల హద్దులను ఏర్పాటు చేశారని తక్షణమే తుర్కయంజాల్ సర్కిల్ ను నాలుగు వార్డులుగా విభజన చేయాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్ ను కలిసి వినతిపత్రం అందజేశారు.తుర్కయంజాల్ మున్సిపాలిటీని జిహెచ్ఎంసిలో విలీనం చేసి రెండు వార్డులుగా విభజించారన్న ప్రచారం పై తుర్కయంజాల్ బీజేపీ సర్కిల్ అధ్యక్షులు ఎలిమినేటి నర్సింహా రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్రంగా మండిపడ్డారు.మున్సిపాలిటీలోని జనాభాను ప్రాతిపదికగా తీసుకొని వార్డుల విభజన చేయాలన్నారు.అదే విధంగా కోహెడ పేరుతో మరో డివిజన్ ఏర్పాటు చేయాలని కోరారు. వార్డుల విభజన అంశంలో ఎలాంటి క్లారిటీ లేకుండా ఎలా రెండు వార్డులుగా విభజన చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.తక్షణమే ప్రభుత్వం స్పందించి జనాభా ప్రతిపాదికను సేకరించి బౌండరీస్ అనుసరించి వార్డులను విభజించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కొత్త రాం రెడ్డి,కొంద్రు పురుషోత్తం, కందాల బల్ దేవ్ రెడ్డి, కరాడి అనీల్ కుమార్,బిందు రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన విజయోత్సవ సంబరాలు



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (డిసెంబర్ 15 ) మండలంలోని శంకర్ కొండ తాండ సర్పంచ్‌గా మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు మంగ్లీ రాములు ఎన్నికయ్యారు. ఎన్నికైన ఆయన కు సోమవారం తండా లో ప్రజలు ఘనంగా సన్మానించి విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తాండ లోని ప్రధాన వీధులలో యువకులు నృత్యాలు చేస్తూ ఊరేగింపు నిర్వహించారు. అనంతరం సర్పంచ్‌గా ఎన్నికైన ఆయనను పలువురు మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మంగ్లీ రాములు మాట్లాడుతూ కాంగ్రెస్ పెద్దల సహకారంతో తండా ను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని, ప్రతినిత్యం ప్రజల మధ్య ఉండి వారి సమస్యలను పరిష్కరిస్తానని చెప్పా రు. విజయోత్సవ సంబరం లో గ్రామ కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అంతఃకరణ శుద్ధితో పనిచేస్తాం...

● లేడీ పర్సు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించండి.. ● సర్పంచ్ అభ్యర్థి కొప్పుల సరిత శ్రీకాంత్ రెడ్డి





**పూడూర్ మేజర్ న్యూస్, (డిసెంబర్ 15):** లేడీ పర్సు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కొప్పుల సరిత శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామంలో సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ లేడి పర్సు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు.సందర్భంగా వారు మాట్లాడుతూ..

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని మన గ్రామం అభివృద్ధి చెందాలంటే తమకు మద్దతుగా నిలవాలని గ్రామ ప్రజలను కోరారు. ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని అని రంగాల్లో అభివృద్ధి చేస్తానని తెలిపారు.గ్రామం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించాలని అన్నారు.గ్రామ అభివృద్ధికి శక్తివంచన లేకుండా పనిచేస్తానని అన్నారు.గ్రామంలోని అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి సంక్షేమం కొరకు కృషి చేస్తానని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. కుత్బుల్లాపూర్ గ్రామం మరింత అభివృద్ధి చెందాలంటే లేడీ పర్సు గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. గ్రామాన్ని అంచలంచలుగా అభివృద్ధి పథంలో నడిపిస్తానని భరోసా కల్పించారు.

**కుత్బుల్లాపూర్ సర్పంచ్‌గా గెలిపించండి...**
**అభ్యర్థి కొప్పుల సరిత శ్రీకాంత్ రెడ్డి:**

1.వీధి దీపాలు తాగునీరు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సిసి రోడ్డు పనులు మొదటి ప్రాధాన్యతగా చేపడతామని తెలిపారు.

2. గ్రామంలో సన్న చిన్న కారు రైతుల పంట పొలాలకు వెళ్లడానికి దారి బాగు చేస్తామని సూచించారు.

3. గ్రామంలోని రైతులకు ప్రధానంగా మూడు రహదారులు ఇబ్బందిగా ఉన్నాయని తెలిపారు వాటిని ఎమ్మెల్యే సహకారంతో బీటీ రోడ్డు వేస్తామని హామీ ఇచ్చారు.

4. ఎస్సీ స్మశానవాటిక సమస్య పరిష్కారం చేస్తామని భరోసా ఇచ్చారు.

5. అసంపూర్తిగా ఉన్న గ్రామ పంచాయతీ భవనాన్ని గెలిచిన వెంటనే పూర్తి చేస్తామని తెలిపారు.

6. ఎమ్మెల్యే సహకారంతో పార్టీలకతీతంగా అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు పెన్షన్లు రేషన్ కార్డులు అందజేస్తామని తెలిపారు.

7. ఈ మధ్యకాలంలోనే వయవృద్ధులకు వికలాంగులకు 80- 90 పింఛన్లు ఇప్పించినట్లు తెలిపారు.

8. గ్రామంలోని మురుగునీరు వర్షపు నీరు వెళ్లడానికి సైడ్ డ్రమ్స్ వేస్తామని అన్నారు.

9. ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేస్తామని అన్నారు.

10. నేరాల నియంత్రణ కొరకు గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు.

11. అన్ని మతాలను గౌరవిస్తూ గ్రామంలోని ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.

12. గ్రామ పెద్దల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధిలో నడిపిస్తానని అన్నారు. ఈనెల 17న జరిగే సర్పంచ్ ఎన్నికల్లో లేడీ పర్సు గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి, మాజీ ఎంపీటీసీ ఆరీఫ్ ఖాన్, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణ-లక్ష్యసాధన-విలువలే విజయ మార్గం

● కల్నల్ రమేష్ కుమార్, ఆకెళ్ల రాఘవేంద్ర సందేశాలతో వెలుగొందిన 'సమయాంతర్'
● పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్, 5వ వార్షికోత్సవం ఘన విజయం



**మేడ్చల్ జిల్లా, ప్రతినిధి/ కీసర, మేజర్ న్యూస్ (డిసెంబర్, 14):**

దమ్మాయిగూడ జిహెచ్ఎంసీ డివిసన్ అహ్మద్ గూడ,కీసర మండలంలోని పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్‌లో 5వ వార్షికోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా, సాంస్కృతిక వైభవంతో నిర్వహించ బడ్డాయి. మంచి-చెడుల మధ్య పోరాటం, ధర్మం-అధర్మంపై ధర్మ విజయం అనే శాశ్వత సత్యాన్ని ప్రతిబింబించే 'సమయాంతర్' ఇతివృత్తంతో ఈ వేడుకలు సందేశాత్మకంగా సాగాయి. ఈ కార్యక్రమాన్ని పాఠశాల డైరెక్టర్ సుశీల్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.

ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా తెలంగాణ సైనిక్ వెల్ఫేర్ డైరెక్టర్ కల్నల్ రమేష్ కుమార్ హాజరై కార్యక్రమానికి విశేష ప్రాధాన్యం చేకూర్చారు. గౌరవ అతిథిగా మోటివేషనల్ స్పీకర్, ఐఏఎస్ మెంటార్ ఆకెళ్ల రాఘవేంద్ర పాల్గొని విద్యార్థులకు జీవిత దిశను చూపించే ప్రేరణాత్మక సందేశం అందించారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, నాటికలు, సంగీత కార్యక్రమాలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. 'సమయాంతర్' ఇతివృత్తానికి అనుగుణంగా రూపొందించిన ఈ సాంస్కృతిక ప్రదర్శనలు నైతిక విలువలు, ధైర్యం, సత్యం, ధర్మ మార్గాన్ని స్పష్టంగా ఆవిష్కరించాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీలత విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ, విద్యతో పాటు విలువల ఆధారిత శిక్షణ ద్వారా వారి సర్వతోముఖాభివృద్ధికి పాఠశాల కట్టుబడి ఉందని తెలిపారు. ముఖ్య అతిథి కల్నల్ రమేష్ కుమార్ మాట్లాడుతూ,... విద్యార్థుల్లో క్రమశిక్షణ, దేశభక్తి, బాధ్యతాభావం పెంపొందించుకోవడం ద్వారానే సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగగలరని సూచించారు. గౌరవ అతిథి ఆకెళ్ల రాఘవేంద్ర లక్ష్యాలను స్పష్టంగా నిర్దేశించుకుని నిరంతర కృషితో ముందుకు సాగితే ఏ విజయాన్నైనా సాధించవచ్చని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఆనందోత్సాహాల మధ్య ఈ 5వ వార్షికోత్సవ వేడుకలు విజయవంతంగా ముగియగా, పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్, కీసర ఉత్తమ విద్యా ప్రమాణాలు, విలువలతో కూడిన విద్యకు నిలువెత్తు ప్రతీకగా నిలిచిందని హాజరైన తల్లిదండ్రులు, అతిథులు ప్రశంసించారు.



రేపుపెద్దేముల్‌లో అయ్యప్ప స్వామి పడిపూజ

# అందరు ఆహ్వానితులే...

● తాండూరు ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ జితేందర్‌రెడ్డి



**పెద్దేముల్,మేజర్ న్యూస్ (డిసెండర్ 15)ః** ఈ నెల 17న (బుదవారం) పెద్దేముల్ మండల కేంద్రంలోని తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్ ఎస్. జితేందర్‌రెడ్డి(దోర) నివాసంలో అయ్యప్ప పడిపూజ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మాల దారణ వేసుకున్న ప్రతి ఒక్క అయ్యప్ప స్వాములతో పాటు మాజీ అయ్యప్ప స్వాములు, మండల ముఖ్య నాయకులు, గ్రామ పెద్దలు, ప్రతి ఒక్కరు పాల్గోని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఎస్. జితేందర్‌రెడ్డి కుమారుడు ఎస్. అభినవ్‌రెడ్డి (కన్యస్వామి) మాలదారణ వేసుకున్న సందర్భంగా అయ్యప్ప స్వామి పడి పూజ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. బుదవారం ఉదయం 10 గటంలకు అయ్యప్ప స్వామి పూజ కార్యక్రమం (కన్యస్వామి) అభినవ్‌రెడ్డి ఇంటి వద్ద ప్రారంభం అవుతుందని అందరు అయ్యప్ప స్వామి పడిపూజల్లో పాల్గొని అయ్యప్ప స్వామి పడిపూజను విజయవంతం చేయాలని కోరారు.

## ఆదరించి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తా...

● గడిసింగాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ
● సర్పంచ్ అభ్యర్థి గోధుమ గడ్డ అలవేలు నర్సింలు....



గడిసింగపూర్ గ్రామంలో ఓటును అభ్యర్థిస్తున్న సర్పంచ్ అభ్యర్థి గోధుమ గడ్డ అలవేలు నర్సింలు.

**పరిగి. మేజర్ న్యూస్ (డిసెంబర్ 15)** పంచాయతీ ఎన్నికల్లో ఆదరించి సర్పంచ్‌గా అవకాశం కల్పించండి గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని గడిసింగాపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ మద్దతుతో పోటీ చేస్తున్న సర్పంచ్ అభ్యర్థి గోధుమ గడ్డ అలవేలు నర్సింలు అన్నారు. సోమవారం గ్రామంలో తన మద్దతు దారులతో కలిసి ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఇంటింటికి వెళ్లి ఓటర్లతో కలుసుకొని ఈ ఎన్నికల్లో తనను సర్పంచ్ గా గెలిపించాలని కోరారు. గ్రామ అభివృద్ధి కోసం ని స్వార్థంగా పనిచేసే లక్ష్యంతో ఎన్నికల బరిలో నిలవడం జరిగిందని పదవి కోసం కాదని ఆయన ఓటర్లకు వివరించారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రజా సేవకుడిగా ఐదేళ్లపాటు పనిచేసి గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని ఈ ఎన్నికల్లో ఆదరించి తనను సర్పంచ్ గా గెలిపించాలని ఆమె కోరారు. ఈ ఎన్నికల్లో అధికార పార్టీ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామంలో నెలకొన్న వివిధ సమస్యలు పరిష్కరించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. గ్రామ అభివృద్ధికిని స్వార్థంగా సేవ చేసే భాగ్యం కల్పించాలని ఓటర్లను విజ్ఞప్తిచేశారు.



ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న సర్పంచ్ అభ్యర్థి గోధుమ గడ్డ అలవేలు నర్సింలు.

# డుమ్మా కొట్టిన 125 మంది ఎన్నికల సిబ్బందిపై చర్యలు

● మూడో విడతలో ఎవరైనా విధులకు గైర్హాజరైతే సస్పెండ్ చేస్తా ●మూడో విడత ర్యాండమైజేషన్‌లో

జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి



రంగారెడ్డి, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 15) : ఫేజ్-1, ఫేజ్-2 పంచాయతీ ఎన్నికల్లో విధులకు ఎగనామం పెట్టిన 125 మందిపై చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి తెలిపారు. ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా సోమవారం పోలింగ్ సిబ్బందిని నియమించే ప్రక్రియలో మూడో విడత ర్యాండమైజేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జనరల్ అబ్జర్వర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్ సమక్షంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు. ఎన్నికల విధులకు డూమ్మా కొడితే చర్యలు తప్పవన్నారు. మొదటి, రెండో విడతలో 125 మందికిపైగా పోలింగ్ సిబ్బంది విధులకు గైర్హాజరైనట్లు, మరి కొంత మంది సిబ్బంది విధులకు హాజరైన రిజిస్టర్‌లో సంతకాలుచేసి ఎన్నికలకు హాజరు కాకుండా ఉన్నారని, ఎంపీడీవోలకు సహకరించలేదన్నారు. వీరందరిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మూడో విడతలో ఎవరైనా విధులకు గైర్హాజరైనా, హాజరై ఎన్నికల విదుల్లో పాల్గొనకుంటే సస్పెండ్ చేస్తానని హెచ్చరించారు. మూడో ర్యాండమైజేషన్ ప్రక్రిలో 4977 ప్రిసైడింగ్ అధికారులను, ఇతర అధికారులతో కూడిన బృందాలను కేటాయించారు. 16వ తేదీనా వీరందరికి శిక్షన తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. శిక్షణ అనంతరం వారికి ఎన్నికల సామాగ్రి, పోలింగ్ మెటీరియల్ పంపిణీ చేసి వారిని ప్రత్యేక వాహనంలో పోలీస్ రక్షణతో పోలింగ్ కేంద్రాలకు తరలించడం జరుగుతందన్నారు. ఈ ర్యాండమైజేషన్ ప్రక్రియలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్, డీపీవో సురేష్ మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారాలకు తెర.. ప్రలోభాలతో ఎర..!

● మాడ్గుల మండలంలోని 34 జి.పిలకు మూడు ఏకగ్రీవ జి.పిలు, హైకోర్టు ఉత్తర్వులతో వాయిదాపడ్డ నర్సంపల్లి జి.పి ఎన్నిక మినహా 30 జి.పిలలో ఈనెల 17న పోలింగ్ ● ఎన్నికల కోడ్‌తో మాడ్గుల మండలంలో సోమవారం సాయంత్రానికి ముగిసిన ప్రచార ఘట్టం ● ఇప్పటివరకు ఒక లెక్క..ఈ 24గంటలు మరో లెక్క అన్నట్లుగా నగదు, మధ్యంతో ఓటర్ల ప్రసన్నానికి ఆరంభమైన ఆశావాహుల పాట్లు

**మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 15):** తెలంగాణ సాధారణ ఎన్నికల మూడో విడత పోలింగ్‌లో భాగంగా సోమవారం సాయంత్రం 5గంటలకు ఈనెల 17న మాడ్గుల మండలంలో జరుగనున్న గ్రామపంచాయతి ఎన్నికల ప్రచారానికి తెరపడింది.మాడ్గుల మండలంలోని 34 గ్రామపంచాయతిలకు కొర్రతాండ, పల్లెతాండ, సంద్రాల్లగడ్డతాండ గ్రామపంచాయతిలు ఏకగ్రీవం కాగా నర్సంపల్లి గ్రామపంచాయతి ఎన్నిక హైకోర్టు ఉత్తర్వులతో ఆగిపోయిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మిగిలిన 30 జి.పిల సర్పంచ్‌లు, వార్డుసభ్యుల స్థానాలకు ఎన్నికలు జరుగనుండగా నోటీఫికేషన్ వెలువడ్డప్పటినుండి ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ఆయా ఆశావాహులుపడరానిపాట్లు పడుతున్నారు. మండలంలోని వివిధ గ్రామాలు, తాండాలకు చెందిన ఓటర్లు పెద్ద సంఖ్యలో హైద్రాబాద్‌తో పాటు పరిసర ప్రాంతాల్లో విద్య, ఉద్యోగ, వ్యాపారాల నిమిత్తం నివాసం ఉంటుండగా ఇటీవల వివిధ



రాజకీయ పార్టీలకు చెందిన సర్పంచ్ ఆశావాహు లు తమ మద్ధతుదారులతో అక్కడికి చేరుకొని అక్కడి ఓటర్లతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటుచేసుకొని వారికి నగదుతో పాటు రవాణా ఖర్చులు సైతం అప్పగించి మచ్చికచేసుకునే ప్రయత్నాలు సాగించినట్లు తెలిసింది. అదేవిధంగా మండలంలో సోమవారం సాయంత్రం 5గంటలకు ప్రచార పర్వం ముగియడంతో ఇప్పటివరకు ఒకలెక్క.. ఈ 24 గంటలు మరో లెక్క అన్నట్లుగా ఆశావాహులు, వారి మద్ధతుదారులు గుట్టుగా ఓటర్లను కలిసి మధ్యం, నగదు పంపిణీకి ముమ్మరయత్నాలు సాగిస్తున్నట్లు సమాచారం. ఇదిలా వుండగా అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల అనంతరం ఏ పనిలేక ఖాళీగా తిరుగుతున్నవారికి గ్రామపంచాయతి ఎన్నికలు వరంలా మారాయని, ఉదయం లేచింది మొదలు మధ్యరాత్రి వరకు ఆయా పార్టీల ఆశావాహుల వద్ద పడిగాపులు గాస్తూ వారిచ్చే నగదు, బిర్యాని, మధ్యంతో పబ్బం గడుపుకుంటున్నట్లు వినికిడి. ఏదిఏమైనా గ్రామపంచాయతి ఎన్నికలకు ఇంకో 24 గంటల గడువే ఉన్నందున పోటీలో ఉన్న సర్పంచ్, వార్డుసభ్యుల అభ్యర్థులు తమను ఓటర్లు గెలిపిస్తారా..

ఓడిస్తారా అన్న టెన్షన్ తట్టుకోలేక తలలు పట్టుకుంటున్నట్లు తెలుస్తోంది.

## పది పరీక్షల షెడ్యూల్‌ను సవరించాలి

**ఎస్టీయూ టీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఏవీ. సుధాకర్**



రంగారెడ్డి, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 15) : పదో తరగతి పరీక్షలు నెలరోజులకు పైగా నిర్వహించడం సరి కాదని ఎస్టీయూ టీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఏవీ. సుధాకర్ అన్నారు. 2026 మార్చి 14వ తేది నుంచి ఏప్రిల్ 16వ తేది వారకు 33 రోజుల పాటు పరీక్షలు నిర్వహించడం ప్రయోగాత్మకంగా ఉందన్నారు. పరీక్షలను సీబీఎస్‌ఈ తరహాలో నిర్వహించాలనే ఉద్దేశ్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు కనబడుతున్నట్లు తెలిపారు. ఈ విధానం వల్ల విద్యార్థులు ఆందోలన చెందుతున్నారని, పరీక్షల టైమ్ టేబుల్‌ను సవరించి, పది రోజుల్లో పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రశ్నా పత్రాలు భద్రపర్చడం, మూల్యంకన ప్రక్రియలపై ప్రభావం చేపే అవకాశం ఉందన్నారు. ఏప్రిల్‌లో ఎండలు తీవ్రంగా ఉండటతో విద్యార్థులు పరీక్షలు రాయడంలో ఇబ్బంది పడతారని ఇది సరైన విధానం కాదని ఆయన పేర్కొన్నారు.

## ప్రజావాణి వినతులకు తక్షణ పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

● అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్, 15):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, లా ఆఫీసర్ చంద్రావతితో కలిసి స్వీకరించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 107 ఫిర్యాదులు అందినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ,... ప్రజావాణి వినతులకు తక్షణ పరిష్కారం చూపడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజలు ఆశతో సమర్పించే ప్రతి వినతిపై సంబంధిత శాఖల జిల్లా అధికారులు పూర్తి బాధ్యతతో స్పందించి, ఎలాంటి ఆలస్యం లేకుండా సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్వీకరించిన ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి, చేపట్టిన చర్యల వివరాలను తప్పనిసరిగా ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. అలాగే ఆన్‌లైన్‌లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా వెంటనే క్లియర్ చేయాలని స్పష్టం చేశారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తూ, ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అదేవిధంగా సీఎంఓ ప్రజావాణికి సంబంధించిన పెండింగ్ కేసులను కూడా అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని త్వరితగతిన పరిష్కరించాలని వివిధ శాఖల జిల్లా అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు.

ఈ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 17వ తేదీన...పోలింగ్ ముగింపు సమయం

● మధ్యాహ్నం 1:00 గంటల వరకు - నిశ్శబ్ద కాలం అమలు ....

● జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 15):** గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 17వ తేదీన పోలింగ్ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోలింగ్ ముగింపు సమయం మధ్యాహ్నం 1:00 గంటల వరకు – నిశ్శబ్ద కాలం (Silence Period) అమలు అవుతుందని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ప్రతీక్ జైన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో మూడవ విడత,పరిగి మండలం, కుల్క చెర్ల, పూడూర్, చౌడాపూర్, దోమ మండలాలలో జరిగే ఎన్నికల సందర్భంగా... ఈ నెల 17 వ తేదీన పోలింగ్ జరగనున్న ప్రాంతాలలో, పోలింగ్ ముగింపు సమయానికి 44 గంటల ముందు నుండి నిశ్శబ్ద కాలం (Silence Period) అమలులో ఉంటుందని కలెక్టర్ తెలిపారు.15వ తేదీన సాయంత్రం 5:00 గంటల నుండి 17.12.2025 మధ్యాహ్నం 1:00 గంటల వరకు.... సంబంధిత పోలింగ్ ప్రాంతాలలో కింది తెలిపిన కార్యక్రమాలు పూర్తిగా నిషేధించిన్నట్లు తెలిపారుఎటువంటి బహిరంగ సమావేశాలు, సభలు, ఊరేగింపులు నిర్వహించరాదన్నారు.సినిమా, టెలివిజన్, సోషల్ మీడియా లేదా ఇతర మాధ్యమాల ద్వారా,సంగీత, నాటక, వినోద కార్యక్రమాల ద్వారా ఎన్నికల ప్రచారం చేయరాదన్నారు.ఈ ఆదేశాలను ఉల్లంఘించిన వారిపై తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం, 2018 – సెక్షన్ 214(2) ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

## లక్ష్మాపూర్ చెరువును కాపాడండి

● యువనాయకుడు క్యాతం మధుకృష్ణ

● ఫార్మా వ్యర్థాల వల్ల నీటి కాలుష్యం ● ప్రజావాణిలో ఫిర్యాదు



**శామిర్ పేట,మేజర్ న్యూస్ (డిసెం బర్,15):** సిద్దిపేట జిల్లా కర్కపట్ల ఫార్మా ఫేజ్-3 పరిధిలోని కంపెనీల నుంచి వెలువడుతున్న రసాయన వ్యర్థాలు లింగాల చెరువులోకి చేరి అక్కడి నుంచి లక్ష్మాపూర్ పెద్ద చెరువులో కలుస్తుండటంతో తీవ్ర నీటి కాలుష్యం ఏర్పడిందని లక్ష్మా పూర్ గ్రామ యువనాయకుడు క్యా తం మధుకృష్ణ తెలిపారు. కాలుష్య నీటి కారణంగా చెరువులో చేపలు మృతిచెందుతున్నాయని, చెరువు ఆయకట్టు కింద ఉన్న వ్యవసాయ పొలాల్లోకి ఈ నీరు చేరడంతో పంటలు రోగాల బారిన పడి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. అలాగే చెరువు నీటిని తాగిన పాడి పశువులు, గేదెలు మృతి చెందుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా చెరువు అంచున ఉన్న బోరు బావి నుంచి గ్రామంలోని వాటర్ ట్యాంకుల్లోకి నీరు నింపి, ఇంటింటికి నల్లాల ద్వారా సరఫరా చేస్తున్నారని, దీంతో గ్రామస్తులు కలుషితమైన, విషపూరితమైన నీటిని వినియోగించాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నీటిని తాగడం వల్ల కొందరు గ్రామస్తులు చర్మవ్యాధులు, టైఫాయిడ్ వంటి ప్రమాదకర వ్యాధుల బారిన పడుతున్నారని తెలిపారు. ఫార్మా కంపెనీల నుంచి వ్యర్థ జలాలు చెరువుల్లోకి రాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని, సంబంధిత పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులను పిలిపించి విచారణ జరిపించి కఠిన చర్యలు చేపట్టాలని క్యాతం మధుకృష్ణ ప్రజావాణిలో అధికారులను కోరారు. లక్ష్మాపూర్ గ్రామ ప్రజలు, రైతులు, పశుపక్షాదుల ఆరోగ్యాన్ని కాపాడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# అభివృద్ధికి పట్టం కట్టండి...

- గ్రామాన్ని 'ఉత్తమ' గ్రామంగా తీర్చిదిద్దుతా..
- కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించండి
- సర్పంచ్ అభ్యర్థి మంచన్పల్లి మల్లమ్మ మల్లేశం









**పూడూర్ మేజర్ న్యూస్, (డిసెంబర్ 15):** కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని సర్పంచ్ అభ్యర్థి మంచన్పల్లి మల్లమ్మ మల్లేశంపేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని పూడుగుర్తి గ్రామంలో సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ కత్తెర గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శక్తి వంచన లేకుండా అంతఃకరణ శుద్ధితో పనిచేస్తానని అన్నారు.ప్రజలు తనను ఆశీర్వదించి సర్పంచ్ భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండి సేవ చేస్తారని అన్నారు.అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలందరికీ అందేలా చూస్తానని తెలిపారు. గ్రామ పెద్దల సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని,యువకుల సూచనలు సలహాలు పాటిస్తూ గ్రామాన్ని ఆర్థిక అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తారని అన్నారు.అధికార కాంగ్రెస్ పార్టీ నాయకుల ప్రలోభాలకు తలగొద్దని ఓటర్లకు సూచించారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని తెలిపారు.గ్రామంలో ఏ సమస్య తలెత్తకుండా చూస్తానని అన్నారు.

**సర్పంచ్‌గా గెలిపించండి..**
**అభ్యర్థి మల్లమ్మ మల్లేశం:**

. గ్రామంలో తాగునీటి సమస్య వీధి దీపాలు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సిసి రోడ్ పనులు మొదటి ప్రాధాన్యతగా చేపడతారని హామీ ఇచ్చారు.

. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామానికి అధిక నిధులు తీసుకొచ్చి నిర్మాణాత్మక పనులు చేపట్టినట్లు సూచించారు.

. వచ్చే ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అధికారాన్ని కైవసం చేసుకుంటుందని ప్రజలు బిఆర్ఎస్ కు మద్దతుగా నిలవాలని కోరారు.

. పుడుగుర్తి గ్రామం నుండి చిలకమర్రి వెళ్లే రోడ్డు పనులు చేపడతామన్నారు.

. అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. నిస్వార్థంతో సేవ చేస్తానని అన్నారు.

. పాఠశాల విద్యార్థులకు విద్యాభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.

. రైతుకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని అన్నారు.

. గ్రామ అభివృద్ధి కొరకు కొట్లాడి నిధులు తీసుకొస్తానని తెలిపారు.

. గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆర్థికంగాను సామాజికంగానూ మౌలిక వనరులను కల్పిస్తూ గ్రామ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తారని తెలిపారు. ఈనెల 17న జరిగే సర్పంచ్ ఎన్నికల్లో కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## పోచారంలో ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ



**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్(డిసెంబర్15):** పోచారం పట్టణంలో గురు స్వామి పసుపునేటి నరేష్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక శివాలయంలో అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ మహా పడిపూజకు పరిసర గ్రామాల నుంచి వందలాది మంది అయ్యప్ప మాలధారులు భక్తిశ్రద్ధలతో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.శివాలయ ఆవరణ భక్తులతో కిటకిటలాడగా, స్వామి అయ్యప్ప శరణుఘోషలతో మారు మోగింది. సంప్రదాయబద్ధంగా ఏర్పాటు చేసిన పడిపూజ కార్యక్రమంలో ఇరుముడి సమర్పణ, గణపతి పూజ, స్వామి దీపారాధన, హారతి వంటి పూజా విధానాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురు స్వామి పసుపునేటి నరేష్ మాట్లాడుతూ... అయ్యప్ప స్వామి కృపతో ప్రతి భక్తుడి జీవితంలో శాంతి, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. అయ్యప్ప మాల ధరించడం ద్వారా క్రమశిక్షణ, ఆత్మ నియంత్రణ, భక్తి భావన పెరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమం ముగింపులో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఆధునిక సాగు పద్ధతులతోనే రైతు ఆదాయం పెంపు

- ఉద్యానశాఖ జాయింట్ డైరెక్టర్ రామలక్ష్మి
- కూరగాయల సాగులో మెళకువలపై మూడు రోజుల శిక్షణ





**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్, 15):**
వాతావరణానికి అనుగుణమైన వంగడాల పెంపకం, కూరగాయల నిల్వకాలం పెంపు, పంట కోత అనంతరం తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఉద్యానశాఖ ఆధ్వర్యంలో "కూరగాయల సాగులో మెళకువలు" అనే శిక్షణ కార్యక్రమాన్ని మూడు రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు ఉద్యానశాఖ జాయింట్ డైరెక్టర్ రామలక్ష్మి సోమవారం తెలిపారు. ఈ కార్యక్రమం ఇండో%-%ఇజ్రాయిల్ అగ్రికల్చర్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో సోమవారం నుంచి ప్రారంభమైంది.

జీడిమెట్లలోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ వెజిటెబుల్స్ అండ్ ఫ్లవర్స్ కేంద్రంలో నిర్వహించిన ప్రారంభ కార్యక్రమంలో ఇజ్రాయిల్ ఎంబసీ అగ్రికల్చర్ అటాచ్ మాషావ్ ఉరి రాబిన్ స్టీన్, డ్యానిల్ హదాద్ (ఎంబసీ ఆఫ్ ఇజ్రాయిల్), జిల్లా ఉద్యానశాఖ అధికారి శ్రీధర్‌తో పాటు 12 రాష్ట్రాల నుంచి వచ్చిన 40 మంది ఉద్యానశాఖ అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జాయింట్ డైరెక్టర్ రామలక్ష్మి మాట్లాడుతూ,... ఈ శిక్షణ కార్యక్రమం కూరగాయలు, పూల సాగు చేసే రైతులకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. మట్టిరహిత కూరగాయల సాగు, బిందుసేద్యం ప్రాముఖ్యత, నీటిలో కరిగే ఎరువుల యాజమాన్య పద్ధతులపై సమగ్ర శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే వాతావరణానికి అనుగుణమైన వంగడాలు, కూరగాయలు ఎక్కువ కాలం నిల్వ ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పంట కోత అనంతరం పాటించాల్సిన విధానాలపై ప్రతినిధులు సుబ్బారావు, శేశ్‌నాథ్ వివరించారు.

కూరగాయల్లో నులిపురుగుల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై పీడీ మాణిక్యరావు సూచనలు, సలహాలు అందించారు. భారత ప్రభుత్వ అగ్రికల్చర్ పీడీ బ్రహ్మదేవ్ మాట్లాడుతూ కూరగాయల అంటుకట్టుట సూత్రాలు, వాటి అభ్యాసం, అలాగే కూరగాయలు మరియు పూల సాగులో ఉన్న వివిధ రకాలు, వాటి ఉపయోగాలపై విస్తృతంగా వివరించారు.

ఈ కార్యక్రమానికి డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ యాస్మిన్ బాషా, ఐఏఎస్ వర్చువల్ విధానంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరై మాట్లాడుతూ, ఈ శిక్షణ కార్యక్రమాన్ని అధికారులు, రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఒక్క అవకాశం ఇవ్వండి...

- గ్రామాభివృద్ధికి కృషి చేస్తా.....
- సర్పంచ్ అభ్యర్థి బొంపల్లి గోరెమ్మ జంగయ్య......




**పరిగి. మేజర్ న్యూస్ (డిసెంబర్ 15).** రాఘవ పూర్ గ్రామ సర్పంచ్‌గా తనకు అవకాశం ఇస్తే గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని సర్పంచ్ అభ్యర్థి బొంపల్లి గోరెమ్మ జంగయ్య అన్నారు. సోమవారం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గ్రామ ప్రజలు ఆశీర్వదించి సర్పంచ్‌గా గెలిపిస్తే గ్రామాభివృద్ధికి కృషి చేస్తానన్నారు. బ్యాలెట్ నమూనా పత్రాలను ఓటర్లకు చూపిస్తూ ఓట్లను అభ్యర్థించారు. తమకు కేటా యించిన బ్యాట్ గుర్తుపై వేటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. గ్రామ ప్రజలకు సేవ చేయడానికి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తానన్నారు. నిరంతరం గ్రామంలో ప్రజలకు సేవ చేసుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు.



ఓటును అభ్యర్థిస్తున్న సర్పంచ్ అభ్యర్థి బొంపల్లి గోరెమ్మ జంగయ్య.

# దేశంలోనే తొలి స్వతంత్ర సహ నైపుణ్య కేంద్రం హైదరాబాద్‌లో ప్రారంభం

సోమాజిగూడ/మేజర్ న్యూస్:భారతదేశ ఆరోగ్య రంగంలో మానవ వనరుల నైపుణ్యాభివృద్ధికి ఒక చారిత్రక మైలురాయిగా, దేశంలోనే తొలి స్వతంత్ర సహ నైపుణ్య కేంద్రం హైదరాబాద్‌లో ప్రారంభమైంది. ఎబెక్‌మెడ్ సంస్థ, భారతదేశ ఆరోగ్య సేవలందించే సంస్థల సంఘం సహకారంతో ఈ అత్యాధునిక శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసింది.ఈ కేంద్రాన్ని భారతదేశ ఆరోగ్య సేవలందించే సంస్థల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ గిర్ధర్ జ్యాని సోమవారం ఉదయం పంజాగుట్టలో వర్చువల్ విధానంలో అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పీవీఆర్‌ఐ కంటి ఆసుపత్రుల సమూహం అధ్యక్షుడు ఆర్. గోవింద్ హరి శిక్షణ అనుభవ గదులను ప్రారంభించగా, కాంటినెంటల్ ఆసుపత్రుల నిర్వాహక అధిపతి రఘునాథ్ రెడ్డి సమక్షంలో కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భారతదేశ ఆరోగ్య సేవలందించే సంస్థల సంఘం ఉప ప్రధాన కార్యదర్శి డాక్టర్ సునిల్ ఖేతర్‌పాల్, ప్రణాం ఆసుపత్రుల సమూహ ప్రధాన నిర్వాహక అధికారి డాక్టర్ అన్నీ ఠాకూర్, రెయిన్‌బో కార్యకలాపాల అధికారి శ్రీ బిజు నాయర్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి అభ్యుదయ భారత్ చారిటబుల్ ట్రస్ట్ అత్యంత ప్రాధాన్యత

▶▶ మాడ్గుల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రతిభచూపిన విద్యార్థినీ, విద్యార్థులకు ప్రతియేటా నగదు ప్రోత్సాహకం

▶▶ ఎంపిసి, బిపిసి, సిఈసి గ్రూపుల్లో మొదటి బహుమతి కింద రూ. **10**వేలు, ద్వితీయ బహుమతి కింద రూ. **5**వేల చొప్పున ఈయేటా **6**మంది విద్యార్థులకు రూ. **45**వేలు అందజేత

▶▶ మాడ్గుల జూనియర్ కళాశాల, ప్రభుత్వ పాఠశాలల్లో వసతుల కల్పన, విద్యాభివృద్ధికి తమ చారిటబుల్ ట్రస్ట్ సేవలు నిరంతం కొనసాగుతాయి : అభ్యుధయ భారత్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సూధిని పద్మారెడ్డి




మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 15): విద్యాభివృద్ధికి, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో వసతుల కల్పన, సౌకర్యాలు మెరుగుపర్చేందుకు అభ్యుధయ భారత్ చారిటబుల్ ట్రస్ట్ అత్యంత ప్రాధాన్యతనిస్తుందని ట్రస్ట్ చైర్మన్, మాడ్గుల స్వయంభూశివాలయ కమిటి వ్యవస్థాపక చైర్మన్ సూధిని పద్మారెడ్డి అన్నారు. పేద, మధ్యతరగతివర్గాల విద్యార్థులకు అండగా నిలుస్తూ వారిలో ప్రతిభను వెలికితీసేందుకు ప్రతియేటా మాడ్గుల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉత్తమ ప్రతిభకనబర్చి అధిక మార్కులు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులకు మొదటి బహుమతి కింద 10వేల రూపాయలు, ద్వితీయ బహుమతి కింద 5వేల రూపాయల నగదు ప్రోత్సాహకాన్ని తన ట్రస్ట్ ద్వారా అందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు మాడ్గుల మండల కేంద్రంలో సోమవారం 2025 ఇంటర్మీడియట్ ద్వితీయ సంత్సరం వార్షిక ఫలితాల్లో ఆంగ్లమాధ్యమంలో ఉత్తమ ప్రతిభకనబర్చిన 6మంది విద్యార్థినీ, విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలను అభ్యుధయ భారత్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పద్మారెడ్డి అందజేశారు. సందర్భంగా ఎంపిసి గ్రూపులో 967 మార్కులు సాధించిన కెంచ అశ్వినికి మొదటి బహుమతి కింద 10వేల రూపాయలు, 932 మార్కులు సాధించిన దేరంగుల విజయ్‌కుమార్‌కు 5వేల రూపాయలు, అదేవిధంగా బిపిసి గ్రూపులో 948 మార్కులు సాధించిన బొడ్డుపల్లి హాసినికి మొదటి బహుమతి కింద 10వేల రూపాయలు, 836 మార్కులు సాధించిన చాట్ల అర్చనకు 5వేల రూపాయల నగదు ప్రోత్సహకాన్ని ఆయన అందజేశారు. సిఇసి గ్రూపులో 863 మార్కులు సాధించిన సయ్యద్ సమీర్‌కు 10వేల రూపాయలు, 808 మార్కులు సాధించిన ఎమ్మె ప్రదీపకు 5వేల రూపాయల నగదు ప్రోత్సహకాన్ని అభ్యుధయ భారత్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పద్మారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాడ్గుల మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో వసతుల కల్పన, సౌకర్యాలు మెరుగు పర్చేందుకు తన అభ్యుధయ భారత్ చారిటబుల్ ట్రస్ట్ ప్రాధాన్యతనిస్తుందని తెలిపారు. విద్యార్థులంతా ఉన్నత లక్ష్యాలను నిర్ధేశించుకొని లక్ష్య సాధనకు పట్టుదల, క్రమశిక్షణతో ముందుకు సాగాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నగదు ప్రోత్సహకాలు అందుకున్న విద్యార్థినీ, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆర్‌వీ కర్ణన్‌కు వినతి పత్రం

**-"బడంగ్‌పేట్ డివిజన్ల విభజన శాస్త్రీయంగా లేదు: బీజేపీ నేతలు"**

**-"జనాభా -విస్తీర్ణ నిబంధనలకు విరుద్ధంగా వార్డుల ఏర్పాటు.."**

బాలాపూర్, మేజరు న్యూస్ (డిసెంబర్ 15):బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో చేపట్టిన డివిజన్ల పునర్విభజన శాస్త్రీయ ప్రమాణాలకు అనుగుణంగా జరగలేదని భారతీయ జనతా పార్టీ నాయకులు ఆరోపించారు. ఈ మేరకు బీజేపీ ప్రతినిధులు జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆర్‌వీ కర్ణన్ కి వినతి పత్రం సమర్పించి, జనాభా ప్రాతిపదికన, విస్తీర్ణ ప్రాతిపదికన డివిజన్ల ఏర్పాటు నిబంధనలకు విరుద్ధంగా జరిగిందని ఆధారాలతో సహా వివరించారు.
బీజేపీ నాయకులు తెలిపిన వివరాల ప్రకారం..16 డివిజన్లను కలిపి రూపొందించిన (57)వ డివిజన్‌లో 60 వేలకుపైగా ఓట్లు ఉండగా, కేవలం ఐదు డివిజన్ల పరిధితో ఏర్పాటైన బాలాపూర్ డివిజన్‌లో మాత్రం సుమారు 20 వేల ఓట్లు మాత్రమే ఉన్నాయని తెలిపారు. అదే విధంగా పక్కనున్న ఆదిభట్లలో కేవలం 25 వేల ఓట్లు ఉన్నప్పటికీ రెండు డివిజన్లుగా విభజించారని గుర్తుచేశారు. ఈ అసమానతల వల్ల ప్రజాప్రాతినిధ్యం దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు.అందువల్ల ప్రతి డివిజన్లో సుమారు 30 వేల ఓట్లు ఉండేలా విభజన సరిచేసి, అవసరమైతే డివిజన్ల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు. డివిజన్ల పునర్విభజన సమయంలో అన్ని రాజకీయ పార్టీలతో పాటు ప్రజల అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని కోరారు.



వినతి పత్రానికి స్పందించిన జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆర్‌వీ కర్ణన్ స్థానికంగా వచ్చిన ప్రతిపాదనల ఆధారంగానే వార్డుల విభజన జరిగిందని తెలిపారు. అయితే అభ్యంతరాలు ఉన్నట్లయితే లోకల్ స్థాయిలో ఉన్న అధికారులతో చర్చించి, పునః పరిశీలన చేస్తామని సానుకూలంగా హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బి ఎం సీ సర్కిల్ అధ్యక్షులు రామిడి వీర కర్ణ రెడ్డి, మాజీ ఫ్లోర్ లీడర్ తోట శ్రీధర్ రెడ్డి, పార్టీ మాజీ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ దడిగ శంకర్, కార్పొరేటర్లు గడ్డం లక్ష్మారెడ్డి, గూడెపు ఇంద్రసేన, పార్టీ ప్రధాన కార్యదర్శి యేల్చల భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారత దిశగా కీలక అడుగు - "గ్రామ్య రిసోర్స్ సెంటర్ ఫర్ ఉమెన్‌తో జీడీసీ అవగాహన ఒప్పందం"




బాలాపూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 15):మహిళల హక్కులు,లింగ సమానత్వంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.బడంగ్‌పేట్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల (జీడీసీ), డా. చి. ప్రసాద్ ఆధ్వర్యంలో మహిళా సాధికారత, లింగ సమానత్వం, మానవ హక్కుల పరిరక్షణ కోసం పనిచేస్తున్న గ్రామ్య రిసోర్స్ సెంటర్ ఫర్ ఉమెన్తో అవగాహన ఒప్పందం (మౌన్) కుదుర్చుకుంది. ఈ ఒప్పందం విద్యార్థులు, సమాజానికి ఉపయోగపడే విధంగా పలు అవగాహన, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నారు.ఈ ఎం ఓ యు కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల బడంగ్‌పేట్ ప్రిన్సిపాల్ డా. చి. ప్రసాద్, గ్రామ్య రిసోర్స్ సెంటర్ ఫర్ ఉమెన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.సుమత పాల్గొన్నారు. ఈ భాగస్వామ్యం ముఖ్యంగా మహిళలు బాలికల హక్కుల భద్రత, మహిళలపై హింస నివారణ అంశాలపై సంఘటనం, సామర్థ్య వృద్ధి (క్యాపాసిటీ బిల్డింగ్) కార్యక్రమాలు, శిక్షణ శిబిరాలు, వర్క్‌షాప్‌లు, సర్టిఫికేట్ కోర్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ ఒప్పందం కింద ఆడ శిశు హత్యలు, బాలికల విక్రయ నిర్మూలన, స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆర్థిక వనరుల అందుబాటు, మహిళలు%-%కుటుంబాల జీవనోపాధి మెరుగుదల, లింగ సున్నిత దృష్టితో స్థిరమైన వ్యవసాయ నమూనాల అభివృద్ధి, మహిళల పునరుత్పత్తి హక్కుల పరిరక్షణ కోసం ఆరోగ్య వ్యవస్థల బలోపేతం వంటి అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టనున్నారు. అలాగే మహిళల కోసం అమలులో ఉన్న ప్రభుత్వ పథకాలు, చట్టాల సమర్థ అమలుకు రాష్ట్ర ప్రభుత్వంతో అనుసంధానం చేయనున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఉప ప్రిన్సిపాల్ డా. ఎన్. రాజ్‌కుమార్, డా. రామరాజ్, డా. వెంకట్ రెడ్డి, డా. నర్సింహ రాజ్, డా. ఎన్. జ్యోతి, డా. కిరణ్మయి, నర్సింహ తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.ఈ భాగస్వామ్యం, మహిళా సాధికారత, లింగ న్యాయం, మానవ హక్కులపై విద్యార్థుల్లో అవగాహన పెరిగి, వారు సామాజిక బాధ్యతతో ముందుకు సాగేందుకు ఇది బలమైన వేదికగా నిలుస్తుందని కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు అభిప్రాయపడ్డారు.

## న్యూ మాస్టర్‌మైండ్స్ జూనియర్ కాలేజ్లో.. సందడిగా కామర్స్ డే

**-"కామర్స్ ఒడిస్సీ-2025 ఘన విజయం"**

**-"వాణిజ్య విజ్ఞానం-నాయకత్వ నైపుణ్యాలకు వేదికగా విద్యార్థుల ప్రదర్శనలు"**






బాలాపూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్15): బడంగ్‌పేట్ సర్కిల్లో ఉన్న న్యూ మాస్టర్‌మైండ్స్ జూనియర్ కాలేజ్‌లో కామర్స్ విభాగం ఆధ్వర్యంలో కామర్స్ ఒడిస్సీ%-%2025 పేరిట కామర్స్ డేను ఘనంగా నిర్వహించారు.విద్యార్థుల్లో వాణిజ్య అవగాహన పెంపొందించడంతో పాటు విశ్లేషణాత్మక ఆలోచనలకు ప్రోత్సాహం కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని రూపకల్పన చేశారు.
విద్యార్థులను పలు బృందాలుగా విభజించి, కామర్స్, ఎకనామిక్స్, సివిక్స్ అంశాలపై సృజనాత్మక ప్రదర్శనలు, చర్చలు, మాక్ పార్లమెంట్‌లు, మాక్ అసెంబ్లీలు నిర్వహించారు. ప్రజాస్వామ్య విధానాలపై అనుభవాత్మక అవగాహన కల్పించిన మాక్ పార్లమెంట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అలాగే కామర్స్ క్విజ్‌లు, వ్యాపారంలో నైతిక విలువలపై ఎథిక్స్ వర్సెస్ బిజినెస్ చర్చలు విద్యార్థుల ఆలోచనలను విస్తరింపజేశాయి.డిజిటల్ ఇండియా నేపథ్యంలో వైర్లెస్%-%క్యాష్‌లెస్ లావాదేవీలు, క్రిప్టోకరెన్సీ ప్రభావం, ప్రపంచ వ్యాపార యుద్ధాలు భారత ఆర్థిక వ్యవస్థపై చూపే ప్రభావం, జీఎస్టీ వల్ల చిన్న వ్యాపారాలకు కలిగే మార్పులు వంటి అంశాలపై చేసిన విశ్లేషణలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పరిశ్రమల నిపుణుడు కార్వన్ లక్ష్మా రెడ్డి (ఐ సీ డబ్ల్యూ ఏ ఐ) విద్యార్థులకు ప్రేరణాత్మక సందేశం ఇచ్చారు. తపస్య డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ త్రివేణి గౌరవ అతిథిగా హాజరయ్యారు. కాలేజ్ చైర్మన్ డా. జగన్మోహన రావు, కార్యదర్శి డా. పాండు, ప్రిన్సిపాళ్లు శ్రీనివాస్ రెడ్డి, నవనీత, కామర్స్ విభాగాధిపతి శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.విద్యార్థులు, బోధనా%-%బోధనేతర సిబ్బంది ఉత్సాహంగా పాల్గొనడంతో "కామర్స్ ఒడిస్సీ%-%2025" విద్యా, సృజనాత్మకత, నాయకత్వానికి అద్భుతమైన నిదర్శనంగా నిలిచింది అని అన్నారు.

## మెజార్టీ స్థానాల్లో బిజెపి అభ్యర్థులను కైవసం చేసుకుంటాం : అందెల శ్రీరాములు యాదవ్

★ ప్రచారంలో పాల్గొన్న ఆచారి, శ్రీరాములుయాదవ్



మహేశ్వరం,మేజర్‌న్యూస్(డిసెంబరు 15): బీజేపీ బలపరిచిన అభ్యర్థులు మెజార్టీ స్థానాలను కైవసం చేసుకుంటామని జాతీయ బీసి కమీషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి, అందెల శ్రీరాములు యాదవ్‌లు అన్నారు. సోమవారం మహేశ్వరం, కందుకూరు మండలాలలో భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థులకు రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్, మాజీ జాతీయ బిసి కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి గ్రామ గ్రామాన తిరిగి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహేశ్వరం మండలంలోని డబుల్ గూడ, సుభాన్ పూర్, రామచంద్రగూడ, కందుకూరు మండలంలోని పులిమామిడి గ్రామంలో ప్రచారం చేయడం జరిగింది. అనంతరం శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ మెజారిటీ స్థానాలను భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు.

# గ్రామాబివృద్దే ధ్యేయంగా పని చేస్తా పనిచేస్తా...

- ఒక్క అవకాశం ఇవ్వండి..
- ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించండి
- సర్పంచ్ అభ్యర్థి తెలుగు రవీందర్





పూడూర్ మేజర్ న్యూస్, (డిసెంబర్ 15): ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని సర్పంచ్ అభ్యర్థి తెలుగు రవీందర్ ప్రజలను కోరారు. సోమవారం మండల పరిధిలోని పూడు గుర్తి గ్రామంలో సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..స్థానిక ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాలు అభివృద్ధి చేస్తానని అన్నారు. అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలందరికీ అందేలా చూస్తారని తెలిపారు.గ్రామ ప్రజలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

**పుడుగుర్తి సర్పంచ్ గా గెలిపించండి..**
**అభ్యర్థి రవీందర్:**

. గ్రామంలోని ప్రధాన సమస్యలన్నింటిని సామరసపూర్వకంగా పరిష్కరిస్తానని తెలిపారు.
. వీధి దీపాలు తాగునీరు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిసి రోడ్లు ఏర్పాటు చేస్తానని తెలిపారు.
. గ్రామంలోని ప్రజల దాహార్తిని తీర్చడానికి మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తానని భరోసా ఇచ్చారు.
. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు పెన్షన్లు రేషన్ కార్డులు సంక్షేమ పథకాలన్నీ అదే విధంగా చూస్తానని తెలిపారు.
. నేరాల నియంత్రణ కొరకు గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తారని అన్నారు.
. విద్యార్థులకు పాఠశాలకు మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తానని అన్నారు.
. 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని తెలిపారు.
. రైతులకు ఏ సమస్యలో ఉన్న అండగా ఉంటానని హామీ ఇచ్చారు.
. యువకులకు క్రీడా ప్రాంగణం ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు.
. గ్రామ అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి పట్టం కడితే అభివృద్ధి పరుగులు పెడుతుందని తెలిపారు ఈ నెల 17న జరిగే సర్పంచ్ ఎన్నికలు ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

# కిష్టాపూర్ కాదు.. పూడూరే డివిజన్ కావాలి

## : పూడూరు గ్రామస్తుల డిమాండ్



**మేడ్చల్, మేజర్ న్యూస్ (డిసెంబర్, 15):**
మేడ్చల్ మున్సిపాలిటీని రెండుగా విభజించి జీహెచ్ఎంసీలో కిష్టాపూర్ పేరుతో డివిజన్ ఏర్పాటు చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ, ఆ డివిజన్‌ను పూడూరు పేరుతో ఏర్పాటు చేయాలని పూడూరు గ్రామస్తులు డిమాండ్ చేశారు.

ఈ మేరకు సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డికి, అలాగే జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం మరియు మేడ్చల్ డిప్యూటీ కమిషనర్ చంద్ర ప్రకాష్ రెడ్డికి గ్రామస్తులు వినతి పత్రాలు అందజేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,.. జీహెచ్ఎంసీ అధికారులు ఏకపక్షంగా వ్యవహరిస్తూ కిష్టాపూర్‌ను డివిజన్ వార్డుగా ప్రకటిస్తూ గెజిట్ విడుదల చేయడం సరికాదని అన్నారు. వార్డుల డీలిమిటేషన్ ప్రక్రియ సక్రమంగా జరగలేదని, ప్రజాభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకోకుండా ఇష్టానుసారంగా వార్డుల విభజన చేయడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.

మేడ్చల్ మున్సిపాలిటీకి అనుబంధ గ్రామంగా కొనసాగిన కిష్టాపూర్‌ను డివిజన్‌గా ఏర్పాటు చేయడాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని, విస్తీర్ణం, జనాభా, మౌలిక సదుపాయాల పరంగా పూడూరు అన్ని విధాలా ముందుందని వివరించారు. పూడూరు గ్రామంలో సుమారు 3500 ఎకరాల రెవెన్యూ భూములు, 4200 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు.

అలాగే 14 గ్రామాలకు కేంద్రంగా ఆదర్శ రైతు సేవా సహకార సంఘం కొనసాగుతుందని గుర్తుచేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పల్లె దవాఖాన, వెటర్నరీ ఆసుపత్రి, పోస్టాఫీస్, గ్రంథాలయం, వార్డు కార్యాలయం వంటి కీలక ప్రభుత్వ సంస్థలు పూడూరులోనే ఉన్నాయని పేర్కొన్నారు. అంతేకాకుండా సెంట్రల్ అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, వీధి దీపాలు, ఇంటింటికీ గ్యాస్ పైప్‌లైన్ వంటి మౌలిక సదుపాయాలు సమర్థవంతంగా అమలులో ఉన్నాయని తెలిపారు.

అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న పూడూరును జీహెచ్ఎంసీ డివిజన్‌గా ప్రకటించడమే న్యాయసమ్మతమని, అధికారులు వెంటనే తగిన నిర్ణయం తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.ఈ వినతి పత్రం అందజేత కార్యక్రమంలోసొసైటీ మాజీ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి,మాజీ ఎంపీటీసీ సింగరేణి పోచయ్య,సొసైటీ మాజీ డైరెక్టర్ శేఖర్ రెడ్డి,మాజీ వార్డు సభ్యుడు తుపాకుల కృష్ణ,నాయకులు పుట్నాల నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

# బురాన్ పల్లి ఉప సర్పంచ్ ఎన్నిక రద్దు చేసి మళ్లీ నిర్వహించాలి....

## జిల్లా పంచాయతీ అధికారికి ఫిర్యాదు చేసిన వార్డు సభ్యులు



వికారాబాద్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 15): వికారాబాద్ మండలంలోని బురాన్ పల్లి గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ ఎన్నికపై గందరగోళం నెలకొంది. బురాన్ పల్లి గ్రామ పంచాయతీకి సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నిక జరిగింది. అనంతరం ఉప సర్పంచ్ ఎన్నిక చేయడానికి ఎన్నిక నిర్వహించడానికి రిటర్నింగ్ అధికారి సిద్ధమయ్యారు. ఎనిమిది వార్డు సభ్యులలో నలుగురు సభ్యులు ఉప సర్పంచ్ పదవికి పోటీ పడ్డారు. దీంతో మరుసటి రోజు 15వ తేదీ ఉదయం పది గంటలకు ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహిస్తామని, సభ్యులందరు సకాలంలో రావాలని రిటర్నింగ్ అధికారి ఎనిమిది సభ్యులకు రాత పూర్వకంగా లేఖలను అందజేశారు. రిటర్నింగ్ అధికారి రాత పూర్వకంగా అధికారికంగా లేఖలను ఇవ్వడంతో సభ్యులందరు తమ ఇండ్లకు వెళ్లిపోయారు. కొద్ది సేపటి తరువాత రిటర్నింగ్ అధికారి నలుగురు వార్డు సభ్యులను పిలిచి వార్డు సర్పంచ్ తో కలిసి ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహించారు. ఈ విషయం తెలిసిన తరువాత మిగిలిన నలుగురు వార్డు సభ్యులు గ్రామంలో పెద్ద ఎత్తున ధర్నా చేపట్టారు. బురాన్ పల్లి గ్రామానికి డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి ,సిఐ భీంకుమార్ వెళ్లి ఆందోళన చేస్తున్న వారితో చర్చించారు. కాగా సోమవారం బురాన్ పల్లి గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు రామస్వామి, మహేందర్, బుజ్జిబాయి, ఇంద్రమ్మ లు జిల్లా పంచాయతీ అధికారిణి జయసుధకు ఫిర్యాదు చేశారు. బురాన్ పల్లి గ్రామంలో ఉప సర్పంచ్ ఎన్నిక న్యాయబద్ధంగా జరగలేదని, సభ్యులందరి సమక్షంతో ఉప సర్పంచ్ ఎన్నికను తిరిగి నిర్వహించాలని వారు ఆమెను కోరారు.

# కొడంగల్ అభివృద్ధిలో కాలయాపన తగదు

- స్థానిక సంస్థల్లో అభివృద్ధికి పట్టం కట్టారనడం శోచనీయం
- కొడంగల్ అభివృద్ధి, పరిరక్షణ ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు

**కొడంగల్, మేజర్ న్యూస్ (డిసెంబరు 15):**
కొడంగల్ అభివృద్ధిలో కాలయాపన తగదని, స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారనడం శోచనీయమని కొడంగల్ అభివృద్ధి, పరిరక్షణ ఐక్య కార్యాచరణ కమిటీ కో కన్వీనర్ జి.సురేశ్‌కుమార్, ఎరన్‌పల్లి శ్రీనివాస్, రమేశ్‌బాబు, పవన్‌కుమార్ అన్నారు. సోమవారం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా...కొడంగల్ అభివృద్ధిలో కాలయాపన సరైంది కాదని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో జేఏసీ జోక్యం చేసుకోలేదని, ఎన్నికలు పార్టీలకతీతంగా జరిగే ఎన్నికలన్నారు. జేఏసీ రాజకీయ పార్టీ కాదని, కొడంగల్ అభివృద్ధి కోసం పోరాటం చేస్తుందన్నారు. అధికార పార్టీకి చెందిన కొందరు అభివృద్ధి నిరోధకులుగా మారారని ఆరోపించారు. విద్యాసంస్థలను కొడంగల్ నుంచి ఇతర ప్రాంతాలకు తరలిస్తే మాట్లాడని నాయకులు ఎన్నికల్లో ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారనడం శోచనీయం అన్నారు. ఇప్పటికైనా కొడంగల్ అభివృద్ధిలో కలిసి రావాలని, లేని పక్షంలో రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో అధికార పార్టీ నేతలు ఓ వైపు, ప్రజలు మరో వైపు బరిలో ఉండేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. సమావేశంలో జేఏసీ నాయకులు మాసాని వెంకటయ్య, వెంకటేశ్, రవీంద్రచారి, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన విద్య దిశగా కీలక అడుగు

## ఆలెన్ హైదరాబాద్‌తో జైన్ హెరిటేజ్ ఒప్పందం : సీఈవో చంద్రశేఖర్




శామీర్‌పేట, మేజర్ న్యూస్(డిసెంబర్,15): గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సెంట్రల్ సిలబస్ ఆధారిత నాణ్యమైన విద్యతో పాటు పోటీ పరీక్షలకు సమగ్ర శిక్షణ అందించాలనే లక్ష్యంతో జైన్ హెరిటేజ్ విద్యాసంస్థలు ప్రముఖ ఆలెన్ హైదరాబాద్ గ్రూప్‌తో ఒప్పందం చేసుకున్నట్లు జైన్ హెరిటేజ్ విద్యాసంస్థల సీఈవో చంద్రశేఖర్ తెలిపారు. శామీర్‌పేట మండలం మజీద్పూర్‌లోని జైన్ హెరిటేజ్ పాఠశాలలో నిర్వహించిన ఈ ఒప్పంద కార్యక్రమంలో ఆలెన్ గ్రూప్ హైదరాబాద్ హెడ్ సౌరబ్ తివారి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ, గ్రామీణ విద్యార్థులు పోటీ పరీక్షల కోచింగ్ కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఒకే ప్రాంగణంలో నాణ్యమైన విద్య, సమగ్ర శిక్షణ అందించడమే ఈ ఒప్పందం ప్రధాన లక్ష్యమన్నారు. వచ్చే విద్యా సంవత్సరానికి గాను 100 మంది విద్యార్థులతో పైలట్ ప్రాజెక్ట్‌గా ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఆలెన్ హైదరాబాద్ హెడ్ సౌరబ్ తివారి మాట్లాడుతూ, ఈ పైలట్ ప్రాజెక్ట్ ద్వారా విద్యార్థులకు అనుభవజ్ఞులైన బోధనా సిబ్బంది, సెంట్రల్ సిలబస్‌తో పాటు పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ అందిస్తామని చెప్పారు. అవసరమైన విద్యార్థులకు హాస్టల్ వసతులు కూడా కల్పిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సుమమ్ నాయర్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొని ఈ విద్యా భాగస్వామ్యాన్ని అభినందించారు.

# గ్రామాభివృద్దే నా ప్రధాన లక్ష్యం....

## బర్కత్ పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కడుమూరి అరుణ భాస్కర్ రెడ్డి



వరిగి. వేంజర్, న్యూన్ (డిసెంబర్ 15). బర్కత్ పల్లి గ్రామాభివృద్ధి నా ప్రధాన లక్ష్యమని గ్రామ ప్రజలు ఒక్కసారి అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని బర్క త్ పల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి కడుమూరి అరుణ భాస్కర్ రెడ్డి గ్రామ ప్రజలను అభ్యర్థించారు. అధికార పార్టీ కాంగ్రెస్ పార్టీ తరఫున బలపరిచిన తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి సహకారంతో జాఫర్ పల్లి గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తానని తెలిపారు. ఎల్లప్పుడు గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ సమస్యలను ఇప్పటికప్పుడు పరిష్కరిస్తానని ఆయన పేర్కొన్నారు. రేపు జరిగే ఎన్నికల్లో బర్కత్ పల్లి గ్రామ ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె కోరారు.

## పాఠకుల ఆదరణే గొప్ప పురస్కారం

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :పాఠకుల ఆదరణకు మించిన పురస్కారం ఏది లేదని ప్రముఖ సాహితీవేత్త ఆచార్య బేతవోలు రామబ్రహ్మం అన్నారు. తెలంగాణ సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో సోమవారం డాక్టర్ దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో జరిగిన కార్యక్రమంలో రామబ్రహ్మం పరిణతవాణి ప్రసంగం చేశారు. తాను రచించిన ఆధునిక వేమన శతకం, క్రొత్త గోదావరి మొదలైన పద్య కృతులు, పద్య కవితా పరిచయం, వ్యాస గౌతమి, పద్యారామం వంటి విమర్శా గ్రంథాలు, మృచ్ఛకటికం ఉత్తర రామచరితం సంస్కృత నాటక వ్యాఖ్యా గ్రంథాలు, హరివంశం, ఉత్తర రామాయణం, షట్చక్రవర్తి చరిత్ర, వర్ణన రత్నాకరం వంటి పద్య కావ్య వ్యాఖ్యాన రచనలు పాఠకుల ఆదరణ పొందాయని, దేవీ భాగవతం యథాతథా తెలుగు అనువాదం కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం అందుకోవడమే కాకుండా లక్ష కాపీలు అమ్ముడు కావడం గొప్ప సంతృప్తినిచ్చిందని తెలిపారు. పరిషత్తు అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షోపన్యాసం చేస్తూ ఆచార్య రామబ్రహ్మం సంస్కృతాంధ్ర భాషా సాహిత్యాలలో విశేషమైన పాండిత్యాన్ని కలిగిన వారిని ప్రశంసించారు.

# మట్టి మాఫియాను అరికట్టాలి




- ▶▶ నోటీసులతోనే సరిపుచ్చుతున్న మైనింగ్ అధికారులు
- ▶▶ ప్రభుత్వ ఆధాయానికి కోట్లలో గండి
- ▶▶ ఫిర్యాదులు చేసినా పట్టించుకోని రెవెన్యూ, మైనింగ్, పోలీసు అధికారులు
- ▶▶ అధికారులు మట్టి మాఫియాకు అండగా ఉంటున్నారు
- ▶▶ చర్యలు చేపట్టకుంటే ఆందోళన ఉధృతం చేస్తాం
- ▶▶ సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోజు రవీంద్రచారి




రంగారెడ్డి, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 15) : ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా మట్టి దందా చేస్తున్న మట్టి మాఫియాను అరికట్టాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోజు రవీంద్రచారి డిమాండ్ చేశారు. మన్సూరాబాద్ గ్రామ రెవెన్యూ పరిధిఓని ఆటోగనర్ సర్వే నెంబర్ 38లో నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు లేకుండా సమిశ్రీ ఇన్‌ఫ్రాస్టక్చర్స్ అండ్ ప్రాజెక్ట్ సంస్థ చేపడుతున్న అక్రమ మట్టి తవ్వకాలపై సీపీఐ ఎల్బీనగర్ నియోజకవర్గ సమితీ కార్యదర్శి సామిడి శేఖర్‌రెడ్డి అధ్యక్షతనలో ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమానికి రవీంద్రచారి హాజరై మట్టి మాఫియాపై ధ్వజమెత్తారు. సుమారు ఆరున్నర ఎకరాల స్థలంలో నిబంధనలకు విరుద్ధంగా మట్టి తవ్వకాలను చేపట్టారని మైనింగ్ రాయాల్టీ ఇన్‌స్పెక్టర్ నిర్ధారించిన, చర్యలు చేపట్టకపోవడం ఏమిటని ప్రశ్నించారు. రంగారెడ్డి జిల్లా మైనింగ్ అధికారులు నోటీసులు ఇచ్చి సరిపుచ్చుతున్నారని, దీంతో ప్రభుత్వ ఆధాయానికి కోట్లలో గండి పడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలాంటి రక్షణ జాగ్రత్తలు పాటించకుండా జలిటిన్‌స్టిక్స్ ఉపయోగంచి బ్లాస్టింగ్‌కు పాల్పడుతున్నారని ఆరోపించారు. మైనింగ్, రెవెన్యూ, జీహెచ్ఎంసీ, పోలీసు అధికారులు, మైనింగ్ మాఫియాతో కుమ్మక్కైమాఫీయాకు అండగా ఉంటున్నారని ఆరోపించారు. మైనింగ్ మాఫియాపై చర్యలు చేపట్టాల్సిన ప్రభుత్వ శాఖల అధికారులు తమ పరిధి రాదంటూ ఒకరిపై మరొకరు దాదవేస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండి పడ్డారు. నమిశ్రీ సంస్థపై జరిమానాలు విధించిన సంస్థ ఒక్కరూపాయి కూడా ప్రభుత్వానికి చెల్లించకుండా పనులు కొనసాగిస్తున్న అధికారుల్లో చలనం లేదని మండిపడ్డారు. కోట్లలో ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్న సమిశ్రీ సంస్థపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు. ఈ ఆందోళన కార్యక్రమంలో సీపీఐ నాయకులు శేషరాజుపల్లి శ్రీదేవి, బోయపల్లి రాములుగౌడ్, సామిడి వంశీవర్ధన్‌రెడ్డి, మర్రి శోభన్, కర్నె సుజాత, బొంగు అరుణ్‌కుమార్‌గౌడ్, గోల్కొండ నాగరాజు, పారిజాత, అరుణ, యుమున, సౌజన్య, కళ్యాణి, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మహాలింగాపురం సర్పంచ్‌గా మాచన్నగారి రాఘవేందర్ రెడ్డి



### 280 ఓట్ల భారీ మెజార్టీతో విజయం

శంకర్పల్లి మేజర్ న్యూస్ (డిసెంబర్ 15) శంకర్పల్లి మండలంలో నిర్వహించిన సర్పంచ్ ఎన్నికల్లో మహాలింగాపురం గ్రామ సర్పంచ్గా మాచన్న గారి రాఘవేందర్ రెడ్డి ఘన విజయం సాధించాడు. ఈనెల 14 జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో నలుగురు అభ్యర్థులు సర్పంచ్ ఎన్నికకు పోటీ చేయగా మాచన్న గారి రాఘవేందర్ రెడ్డి ప్రత్యర్థి అభ్యర్థి పై 280 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందాడు. ఈ సందర్భంగా రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ తనను ఎంతో నమ్మకంతో భారీ మెజార్టీతో సర్పంచ్ గా ఎన్నుకున్నందుకు గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే ఐదు సంవత్సరాలలో గ్రామ అభివృద్ధికి ప్రజలతో కలిసి మండలంలోనే గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని అన్నారు. తన విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## దొంతాన్ పల్లి గ్రామ సర్పంచ్‌గా అబ్దుల్ అజీజ్ మహమ్మద్



శంకర్పల్లి మేజర్ న్యూస్ (డిసెంబర్ 15)శంకర్పల్లి మండలంలోని దొంతాన్ పల్లి గ్రామ సర్పంచ్ గా అబ్దుల్ అజీజ్ మహమ్మద్ ధన విజయం సాధించారు. ఆదివారం జరిగిన సర్పంచ్ ఎన్నికలలో ప్రత్యర్థి అభ్యర్థి పై 34 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఈ సందర్భంగా అజీజ్ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో గ్రామ సర్పంచ్ అవకాశం ఇచ్చినందుకు తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే ఐదు సంవత్సరాలు గ్రామ అభివృద్ధికి ప్రజలతో కలిసి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. గ్రామంలో మిగిలి ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేస్తానని తెలిపారు. ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రతి ఇంటికి చేరేలా కృషి చేస్తానని తెలిపారు. ప్రతి ఒక్కరికి గ్రామంలో అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధికి సహకరిస్తానని అన్నారు.

# మోకిలా గ్రామ సర్పంచ్‌గా చిట్టంపల్లి శేఖర్

### గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా





శంకర్పల్లి మేజర్ న్యూస్ (డిసెంబర్ 15)శంకర్పల్లి మండలంలోని మోకిలా గ్రామ సర్పంచ్ గా చిట్టంపల్లి శేఖర్ ఘనవిజయం సాధించారు. ఆదివారం రోజున జరిగిన సర్పంచ్ ఎన్నికలలో ప్రత్యర్థి అభ్యర్థి పై భారీ ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో భారీ మెజార్టీతో సర్పంచ్ గా అవకాశం ఇచ్చిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. తనకు సర్పంచ్ గా గెలవడానికి వెన్నంటే ఉండి సహకారం అందించిన కాంగ్రెస్ పార్టీ మోకిలా గ్రామ అధ్యక్షులు సత్యం, పిఎసిఎస్ చైర్మన్ గోపాల్ తదితరులకు ధన్యవాదాలు తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు. గ్రామంలో మిగిలి ఉన్న అభివృద్ధి పనుల కోసం నిరంతరం పాటు పడతానని అన్నారు. ప్రభుత్వం నుండి వచ్చే అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేరేలా కృషి చేస్తానని అన్నారు. రోజురోజుకు అభివృద్ధి చెందుతున్న మోకిలలో ప్రతి ఒక్కరి సహకారంతో మరింత అభివృద్ధి చెందేందుకు తనవంతు కృషి చేస్తారని తెలిపారు.

## కొండకల్ గ్రామ సర్పంచ్‌గా ఎరుకలి శేఖర్



### 760 ఓట్ల మెజార్టీతో ఘనవిజయం

శంకర్పల్లి మేజర్ న్యూస్ (డిసెంబర్ 15) శంకర్పల్లి మండలంలోని కొండకల్ గ్రామ సర్పంచ్గా ఎరుకలి శేఖర్ ఘన విజయం సాధించారు. ఆదివారం రోజున జరిగిన సర్పంచ్ ఎన్నికలలో ప్రత్యర్థి అభ్యర్థిపై 760 ఓట్ల భారీ మెజార్టీతో విజయం సాధించారు. ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడుతూ తలపై ఎంతో నమ్మకంతో భారీ మెజార్టీతో సర్పంచ్గా ఎన్నుకున్నందుకు గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. తన విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడతానని అన్నారు. గ్రామంలో మిగిలి ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేయడానికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. గ్రామ అభివృద్ధి కోసం అందరితో కలిసి పనిచేస్తానని తెలిపారు. ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ అభివృద్ధి పథకాలను గ్రామంలోని ప్రతి ఇంటికి చేరేలా కృషి చేస్తానని అన్నారు. గ్రామంలో ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## పిల్లిగుండ్ల గ్రామ సర్పంచ్‌గా జంగంపేట స్వాతి కాంత్ రెడ్డి



### 82 ఓట్ల మెజార్టీతో విజయ

శంకర్పల్లి మేజర్ న్యూస్ (డిసెంబర్ 15) శంకర్పల్లి మండలంలోని పిల్లిగుండ్ల గ్రామ సర్పంచ్ గా జంగంపేట స్వాతి కాంత్ రెడ్డి ఘన విజయం సాధించారు. ఆదివారం రోజున జరిగిన సర్పంచ్ ఎన్నికలలో ప్రత్యర్థి అభ్యర్థిపై 82 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తనను సర్పంచ్ గా ఎన్నుకున్న గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. తన విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం అందరితో కలిసి కృషి చేస్తానని అన్నారు. ప్రభుత్వం నుండి వచ్చే అభివృద్ధి సంక్షేమ పథకాలను గ్రామంలోని ప్రతి ఇంటికి వచ్చేలా కృషి చేస్తానని అన్నారు. గ్రామం అభివృద్ధి కోసం నిరంతరం పాటు పడతానని అన్నారు.

## శేరిగూడ గ్రామ సర్పంచ్‌గా నివేదిత ఇంద్రసేనారెడ్డి



### 18 ఓట్ల మెజార్టీతో విజయం

శంకర్పల్లి మేజర్ న్యూస్ (డిసెంబర్ 16)శంకర్పల్లి మండలంలోని శేరిగూడ గ్రామ సర్పంచ్ గా నివేదిత ఇంద్రసేనారెడ్డి ఘన విజయం సాధించారు. ఆదివారం రోజున జరిగిన సర్పంచ్ ఎన్నికలలో ప్రత్యర్థి అభ్యర్థిపై 18 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తనను సర్పంచ్ గా ఎన్నుకున్న గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. తన విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం అందరితో కలిసి కృషి చేస్తానని అన్నారు. ప్రభుత్వం నుండి వచ్చే అభివృద్ధి సంక్షేమ పథకాలను గ్రామంలోని ప్రతి ఇంటికి వచ్చేలా కృషి చేస్తానని అన్నారు. గ్రామం అభివృద్ధి కోసం నిరంతరం పాటు పడతానని అన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లతో పేదింటి కల నెరవేరు

## లక్ష్మాపూర్‌లో లబ్ధిదారుల ఆనందం

**శామిర్ పేట,మేజర్ న్యూస్(డిసెంబర్,15):** లక్ష్మాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించారు. వివిధ దశల్లో కొనసాగుతున్న ఇండ్ల పనుల పురోగతిని తెలుసుకుంటూ, లబ్ధిదారులకు ఇందిరమ్మ బిల్లులు సక్రమంగా అందుతున్నాయా అని అడిగి సోమవారం రోజు తెలుసుకున్నారు. ప్రభుత్వ సహకారంతో ఇండ్ల నిర్మాణం సాగుతుండటంతో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. గ్రామంలో మొదటి దశలో 16 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా, వాటిలో 8 ఇండ్లు ప్రస్తుతం వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో నేటికీ రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్లకు 3200 కోట్ల రూపాయల వరకు చెల్లింపులు జరిగాయని నాయకులు తెలిపారు. పేదింటి కల నిజమవుతున్నందుకు ముఖ్యమంత్రికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బండి జగన్నాథం మాట్లాడుతూ, గత ప్రభుత్వాలు డబుల్ బెడ్‌రూమ్ పేరుతో ప్రజలను మోసం చేశాయని, కాంగ్రెస్ పాలనలోనే పేదలకు న్యాయం జరుగుతోందని అన్నారు. జిల్లా డీసీసీ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్ ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఇండ్ల నిర్మాణాలను పరిశీలిస్తూ లబ్ధిదారులకు అండగా ఉండాలని తెలిపారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఇండ్లు నిర్మించుకునే పూర్తి అవకాశం ఉందని స్పష్టం చేశారు.



ఈ కార్యక్రమంలో లక్ష్మాపూర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కటికల గోపి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొమ్ము లక్ష్మణ్, సత్యనారాయణ, కీసర నరసింహులు, అలాగే బండి రవి, భోగా ఆనంద్, కనకయ్య, బట్టు ఆంజనేయులు పాల్గొన్నారు. నాయకులు ఇంటింటికి వెళ్లి ఇండ్ల పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసుకుని గృహప్రవేశాలు చేయాలని లబ్ధిదారులకు సూచించారు.

# దివ్యాంగుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

## జిల్లా యంత్రాంగం స్పష్టమైన దిశానిర్దేశం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్,15):** మహిళా, శిశు, దివ్యాంగులు .. వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దివ్యాంగుల జిల్లా స్థాయి సమావేశం సోమవారం జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహించారు.

ఈ సమావేశానికి వివిధ జిల్లా శాఖల ముఖ్య అధికారులు ముఖ్య అతిథులుగా హాజరై, జిల్లాలో దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. దివ్యాంగుల హక్కులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, వైద్య, విద్యా, ఉపాధి సంబంధిత అంశాలపై విస్తృతంగా చర్చించి, సమస్యల పరిష్కారానికి అవసరమైన మార్గాలపై స్పష్టమైన దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారిణి శారద మాట్లాడుతూ,... దివ్యాంగుల సంక్షేమానికి తమ శాఖ నిరంతరం కృషి చేస్తోందని, జిల్లాలోని ప్రతి దివ్యాంగుడికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు



అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. దివ్యాంగులు ఎదుర్కొనే సమస్యలను ఆలస్యం లేకుండా పరిష్కరిం చేందుకు సంబంధిత శాఖల సమన్వయంతో పని చేస్తామని హామీ ఇచ్చారు.

ఈ సమావేశంలో డీఆర్డీవో సాంబశివరావు, జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారి వినోద్ కుమార్, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్, డీఈఓ, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే దివ్యాంగుల అసోసియేషన్ ప్రెసిడెంట్లు కిరణ్, వెంకట్, వినయ్, శ్రీనివాస్ రెడ్డి, శివకృష్ణ, టైగర్ నరసింహ, శంకర్ నాయక్, నాగరాజు, శ్రీశైలం, నాగలక్ష్మి, ఎన్జీఓ ప్రెసిడెంట్లు ఉమర్ ఖాన్, మధుసూదన్ రెడ్డి, పాప రావు, శ్యామ్ సుందర్, డిడబ్ల్యుఓ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మన గ్రామాభివృద్ధి మన బాధ్యత...

- మాదారం గ్రామ బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి, మాజీ సర్పంచ్ బోయిని రాములు



కత్తెర గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న సర్పంచ్ అభ్యర్థి బోయిని రాములు.



బోయిని రాములు.

మాదారం గ్రామ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి.

పరిగి. మేజర్ న్యూస్ (డిసెంబర్ 15). అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తానని మాదారం గ్రామ బిఆర్ ఎస్ సర్పంచ్ అభ్యర్థి, మాజీ సర్పంచ్ బోయిని రాములు అన్నారు. ఎన్నికల ప్రచారం లో భాగంగా ప్రజలు ఆశీర్వదించి కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. మీ ఇంటి బిడ్డనైన నన్ను నిండు మనసుతో ఆదరించి ఆశీర్వదించాలని కోరారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం గ్రామ అభివృద్ధి కోసం పాటుపడతానని బోయిని రాములు పేర్కొన్నారు. గ్రామపంచాయతీని అభివృద్ధి బాటలో తీసుకెళుతానని పేర్కొన్నారు.



ఎన్నికల ప్రచారంలో భాగంగా ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం.

# గ్రామానికి సేవ చేసి అవకాశం ఇవ్వండి...

- కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించండి..
- సర్పంచ్ అభ్యర్థి తుంపల్లి రాఘవేందర్



**పూడూర్ మేజర్ న్యూస్, (డిసెంబర్ 15):** కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని బిజెపి పార్టీ అభ్యర్థి తుంపల్లి రాఘవేందర్ పేర్కొన్నారు. మండల పరిధిలోని ఎన్మెపల్లి గ్రామంలో ఒక్కొక్క ఓటర్ ను కలిసి తమకు మద్దతు తెలిపాలని ఇంటింటికి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఒక్క అవకాశం ఇచ్చి సర్పంచిగా గెలిపిస్తే గ్రామానికి నిస్వార్థంగా సేవ చేస్తానని తెలిపారు. ఎన్మెపల్లి గ్రామం అభివృద్ధి తమతోనే సాధ్యమని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని రంగాలను అభివృద్ధి చేస్తానని తెలిపారు. శక్తివంచన లేకుండా నిస్వార్థంగా గ్రామ అభివృద్ధి కొరకు పని చేస్తానని ఆయన వ్యాఖ్యానించారు.

**సర్పంచ్‌గా గెలిపించండి..** అభ్యర్థి రాఘవేందర్: గ్రామంలోని ప్రధాన సమ స్యలను అన్నింటిని సామరస్య పూర్వకంగా పెద్దల సమక్షంలో పరిష్కరిస్తారని తెలిపారు.వీధి దీపాలు తాగునీరు సిసి రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులు చేపడతానని అన్నారు.గేటు నుంచి గ్రామం వరకు రోడ్డు కిరువైపులా లైట్లు ఏర్పాటు చేస్తానని తెలిపారు.పేద విద్యార్థులకు అండగా ఉంటానని అన్నారు. గ్రామంలో కమ్యూనిటీ భవనం,లైబ్రరీ ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. ఆలయాల అభివృద్ధికి తోడ్పడుతానని అన్నారు.మీ బిడ్డగా ఒక్క అవకాశం ఇచ్చి సర్పంచిగా గెలిపించాలని కోరారు.ఈ నెల 17న జరిగే సర్పంచ్ ఎన్నికల్లో కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# సయ్యద్ పల్లి గ్రామ అభివృద్ధికి.. శక్తివంచన లేకుండా కృషి చేస్తా....

### సర్పంచ్ అభ్యర్థి పల్లెమోని మంజుల శ్రీనివాస్....

**పరిగి. మేజర్ న్యూస్ (డిసెంబర్ 15)**



సయ్యద్ పల్లి గ్రామపంచాయతీ ప్రజలు ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో తనను సర్పంచ్‌గా గెలిపిస్తే.. సయ్యద్ పల్లి గ్రామ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని బిఆర్ఎస్ పార్టీ బలపరచిన సర్పంచ్ అభ్యర్థి పల్లెమోని మంజుల శ్రీనివాస్ అన్నారు. సోమవారం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రేపు జరిగే ఎన్నికల్లో కత్తెర గుర్తుకు ఓటేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామస్తులను అభ్యర్థిం చారు. ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి తన వంతుగా సహాయ సహకారాలు అందించినట్లు చెప్పారు. సయ్యద్ పల్లి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు తనకు సర్పంచిగా అవకాశం కల్పించాలని కోరారు.

# జిల్లాలో మూడవ దశ ఎన్నికలకు కట్టుదిట్టమైన బందోబస్త్ ఏర్పాట్లు

### ఎస్పీ స్నేహ మెహ్రా



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 15):** జిల్లాలోని పరిగి, కుల్కచర్ల, దోమ, పూడూరు మరియు చౌడాపూర్ మండలాల పరిధిలో డిసెంబర్ 17, 2025న జరగనున్న మూడవ దశ పంచాయతీ సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, ఎన్నికలు శాంతియుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన బందోబస్త్ ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా తెలిపారు. జిల్లాలో మొత్తం 145 పోలింగ్ లొకేషన్లలో ఎన్నికలు నిర్వహించను న్నట్లు, ఈ బందోబస్త్ విధుల కోసం సుమారు 800 మంది పోలీస్ సిబ్బందిని వినియోగిస్తున్నట్లు ఆమె తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా మాట్లాడు తూ...సోమవారం సాయంత్రం 5:00 గంటల నుండి 'సైలెంట్ పీరియడ్' ప్రారంభమైందని, పోలింగ్ పూర్తయ్యే వరకు ఎలాంటి ఎన్నికల సభలు, సమావేశాలు, ఇంటింటా ప్రచారం, లౌడ్‌స్పీకర్ల వినియోగం, ర్యాలీలు మరియు బైక్ ర్యాలీల నిర్వహణ పూర్తిగా నిషేధించబడిందని తెలిపారు.ఎన్నికల సమయంలో అలజడులు సృష్టించేందుకు ప్రయత్నించినా, లేదా సామాజిక మాధ్యమాలలో తప్పుడు, విద్వేషపూరిత ప్రచారాలు చేసినా, అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని ఆమె హెచ్చరించారు. ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా జరిగేందుకు జిల్లా ప్రజలు పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలని ఆమె కోరారు.